



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, ఫిబ్రవరి 8, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ భేటీ

- 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- సమావేశాలు 6 రోజుల పాటు జరిగే చాన్స్
- 6 గ్యారంటీల అమలు, కులగణన బిల్లు తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం
- ఏర్పాట్లపై మండలి చైర్మన్, స్పీకర్ సమీక్ష

హైదరాబాద్: తెలంగాణ మూడో శాసనసభ తొలి బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11.30కి శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగిస్తారు. ఈ నెల 9న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, ఆమోదం ఉంటాయి. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 10వ తేదీన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. కాగా బడ్జెట్‌లోని అంశాలపై 12 నుంచి చర్చ జరగనుంది. ఆరు రోజుల పాటు బడ్జెట్‌పై చర్చ జరుగుతుందని భావిస్తుండగా, గురువారం స్పీకర్ అధ్యక్షతన జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో సమావేశ తేదీలు, ఎజెండా ఖరారు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే బీఏసీ ఇంకా ఏర్పాటు కాకపోవడంతో విపక్ష పార్టీల నేతలతో సంప్రదించి సభ నిర్వహణ తీరు తెన్నులపై స్పీకర్ నిర్ణయం తీసుకోనున్నారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమీక్ష నిర్వహించారు





## యువరాజు స్టార్టప్ కాదు.. స్టార్ట్ కూడా కాదు

### కాంగ్రెస్‌కు 40 సీట్లైనా రావాలని కోరుకుంటున్నా

- 'ఉత్తరం-దక్షిణం'తో దేశానికి నష్టం
- మా పన్నులు-మా డబ్బులు.. ఇదా వాదన?
- మానవ శరీరం లాంటిదే దేశం కూడా
- నాటి సీఎంలకు రాసిన లేఖే సాక్ష్యం
- దేశమంతటా పైప్‌లైన్‌తో వంటగ్యాస్
- సౌరశక్తి ద్వారా ఉచితంగా కరెంటు
- 'వికసిత భారత్'ను నిర్మిస్తాం
- రాజ్యసభలో ప్రధానమంత్రి మోదీ

2లో

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెసకు 40 సీట్లు రావాలని కోరుకుంటున్నానని ప్రధాని నరేంద్రమోదీ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి సభ్యురాలైన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల.. కాంగ్రెస్ 40 సీట్లనైనా గెలుచుకోగలదా? అని సవాల్ విసిరారు. మమత వ్యాఖ్యలను ప్రధాని మోదీ పరోక్షంగా ప్రస్తావిస్తూ.. '40 సీట్లను కూడా కాంగ్రెస్ దాటలేదని పశ్చిమ బెంగాల్ నుంచి ఆ పార్టీకి ఓ సవాల్ వచ్చింది.

## ఎన్డీయేను బలపరచండి!..

- దేశం బలోపేతం కావడమే మా లక్ష్యం
- ఏపీలో జగన్‌కు వ్యతిరేక పవనాలు
- చంద్రబాబుతో అమిత్‌షా 'పొత్తు చర్చలు'
- ఢిల్లీలో సుమారు గంటపాటు భేటీ
- కలిసి పనిచేయడంపై అవగాహన?



2లో

న్యూఢిల్లీ: దేశ, రాష్ట్ర ప్రయోజనాల రీత్యా కలిసి పని చేయడంపై టీడీపీ, బీజేపీ మధ్య ఒక అవగాహన ఏర్పడినట్లు తెలిసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపు మేరకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు బుధవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఇరువురు నేతలు సమావేశమయ్యారు. సుమారు గంటపాటు చర్చించుకున్నారు. దేశవ్యాప్తంగా ఎన్డీయేను బలోపేతం చేస్తున్నామని, దేశాన్ని బలోపేతం చేయాలంటే అన్ని ప్రాంతాల్లో తమ కూటమి అవసరమని అమిత్ షా పేర్కొన్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో కూడా పలు పార్టీలు బీజేపీ వైపు చూస్తున్నాయని, ఈసారి 400 సీట్లకు పైగా విజయం సాధించాలనే లక్ష్యం పెట్టుకున్నామని ఆయన చెప్పినట్లు సమాచారం. రాష్ట్రంలో బీజేపీ - తెలుగుదేశం పొత్తు కుదిరితే బీజేపీ గెలిచే అవకాశాలున్న సీట్ల గురించి కూడా అమిత్ షా ఆరా తీసినట్లు తెలిసింది. రాష్ట్రంలో జగన్ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని తమకు సమాచారం అందిందని కూడా చెప్పినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో గతంలో ఎన్డీయేను బలోపేతం చేసినట్లుగానే... ఇప్పుడూ సహకరించాలని చంద్రబాబును అమిత్‌షా కోరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## 15 రోజుల్లో 15 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ

### 60 కొత్త ఖాళీల భర్తీకి త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్

- సింగరేణిలో అన్నిసమస్యల పరిష్కారానికి కృషి: రేవంత్‌రెడ్డి
- 441 మంది కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందజేసిన సీఎం
- గత ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆరోపణ



## హోదాను మళ్లీ మోదీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టడానికా?

- ఇంకో 8 లక్షల కోట్ల అప్పు చేయడానికా?
- లిక్కర్, మైనింగ్ మాఫియా కోసమా?
- బాపట్ల సభలో సీఎం జగన్‌పై షర్మిల ఫైర్



2లో

## తెలంగాణలో 3 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు

### రూ.38,279 కోట్లతో 1,719 కి.మీ రోడ్ల నిర్మాణానికి ఆమోదం

రాజ్యసభలో కేంద్ర మంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రహదారి ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భారత్‌మాల పరియోజన%--%1 కింద గ్రీన్‌ఫీల్డ్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.



2లో

## ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

- మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ
- 12వ తేదీ నుంచి పక్రియ ప్రారంభం
- 12వ నుంచి 22వ తేదీ మధ్య దరఖాస్తుల స్వీకరణ
- 24వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్
- వివరాలు వెల్లడించిన మంత్రి బొత్స

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను బుధవారం మధ్యాహ్నం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సచివాలం నుంచి విడుదల చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం అవుతుందని..



# అద్భుత ఇంజనీరింగ్ నైపుణ్యం రామప్ప దేవాలయ నిర్మాణం

నేటికీ అంతు చిక్కని శిల్ప సంపద రహస్యాలు ఎన్నో

భక్తులు చేత పూజలు అందుకుంటున్న కాకతీయ రుద్రేశ్వర రామప్ప దేవాలయం

భారతదేశ 39వ ప్రపంచ వారసత్వ ప్రదేశంగా రామప్ప దేవాలయం





(గొల్లూరి గణేష్ సాగర్) యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

రామప్ప దేవాలయం ఓరుగల్లును పరిపాలించిన కాకతీయ రాజులు నిర్మించిన చరిత్రక దేవాలయం.. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరానికి 220 కిలోమీటర్ల దూరంలో ములుగు జిల్లా, పాలెం పేట, గ్రామంలో ఉంది. రామప్ప దేవాలయం అద్భుత శిలల సౌందర్యం, 12 ఎకరాల సువిశాల స్థలంలో చుట్టూ ఉద్యానవనాలు ఈ ఆలయానికి ఉన్న ప్రత్యేకతలు. శిల్ప కళాకృతులు, స్త్రీల శిల్పాల మెడలో హారాలు అద్భుతంగా రాయితో నగలను అందంగా ఆకర్షణీయంగా చెక్కిన శిల్పులు చెక్కారు. ఆలయంలో నంది విగ్రహం ప్రధాన ఆకర్షణ... అడుగడుగునా ఏనుగులు, సింహాల, స్త్రీల విగ్రహాలలో శిల్పి కళా నైపుణ్యం కనిపిస్తుంది. రామప్ప ఆలయం కట్టడం ఒక ఇంజనీరింగ్ అద్భుతం. శిల్పాలపై శివతాండవం శివ కళ్యాణం, నాట్యరూపాలు వివిధ భంగిమలతో 12 మదనికలు, నాగిని, కోయ స్త్రీ శిల్పాలు, రాతి స్తంభాల మధ్య సన్నని దారం పట్టే రంధ్రాలు నేటికీ అంతుచిక్కని రహస్యం. నీటిలో తేలే ఇటుకలు, ప్రత్యేకంగా స్వరాలు పలికే శిల్పాలు, దేవాలయ గుడిలోని అంతా చీకటిగా ఉన్న గర్భగుడిలో వెలుతురు ఉండడం విశేషం.






## చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలని ఓయూలో నిరాహార దీక్ష కూర్చున్న వలిగొండ నరసింహ, బోనాల నగేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 7... చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నేతలు నిరసన దీక్షకు కూర్చున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు కు నిరసన గా బాల్క సుమన్ ను తక్షణ మే అరెస్ట్ చేసి తన అక్రమ ఆస్తుల మీద విచారణ చేపట్టాలని రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని అనే డిమాండ్ తో నిరాహార దీక్ష చేస్తున్న ఓయూ జెఏసి రాష్ట్ర అధికార ప్రతినిధి బోనాల నగేష్ వలిగొండ నరసింహ తో కూడిన విద్యార్థి బృందం దీక్ష చేస్తున్న శిబిరానికి వచ్చి మాట్లాడిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు రెడ్డి శీను శాంతికుమార్ గడ్డం ప్రవీణ్ కుమార్ కొండారెడ్డిపల్లి శేఖర్ సంజు సాయికుమార్ పార్థు నరేశ్ శ్యాంసుందర్ ఏపూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కల్పించిన యస్ ఐ కిరణ్‌కుమార్

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 07 : జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం రోజున స్థానిక కథలాపూర్ యస్ ఐ. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపైన అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా యస్ ఐ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ నిత్యం దేశంలో ఏదో ఒక మూలన సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. దీనిపట్ల ముఖ్యంగా యువత జాగ్రత్త ఉండాలని ఆన్లైన్లో వచ్చే మోసపూరిత కాల్స్ విషయంలో గానీ,అలాగే తరచుగా సైబర్ నేరగాళ్ళు పంపే ఓటీపీ ల పట్ల మీరు జాగ్రత్త గా ఉండటమే కాకుండా ప్రజలకు కూడా తగిన అవగాహనా కల్పించాలని విద్యార్థులను కోరారు.అంతేకాకుండా మీ మొబైల్ వచ్చే మెసేజ్ గానీ, వాట్సాప్ వచ్చే లింక్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల బోధన సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..! ఎల్ఐసీ రికార్డు!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో మొదలైన మార్కెట్లు ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. దీంతో ప్రారంభంలో వచ్చిన లాభాలు ఆవిరయ్యాయి. ఉదయం సెనెక్స్ 72,269.12 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత కొంత సేపు లాభాల్లో కొనసాగిన సెన్సెక్స్ అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 71,602.14 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 72,385.93 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 354.21 పాయింట్లు పతనమై 71,731.42 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82.10 పాయింట్లు తగ్గి.. 21,771.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,528 షేర్లు పురోగమించగా.. 1,858 షేర్లు పతనమయ్యాయి. 103 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో టాప్ లూజర్స్‌లో యూపీఎల్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. టాటా మోటార్స్, కోల్ ఇండియా, బీపీసీఎల్, సన్ ఫార్మా, సిప్లా లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎఫ్ఎంసీజీ 0.3–0.9 శాతం వరకు తగ్గాయి. ఆటో, ఫార్మా, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ ఒక్కొక్క శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ రంగ జీవిత సంస్థ సోమవారం కొత్త మైలురాయిని అందుకున్నది. పబ్లిక్ ఇష్యూ అనంతరం ఎల్ఐసీ షేరు తొలిసారిగా రూ.1000 మార్క్‌ను అందుకున్నది. ఓ దశలో 8.8శాతం పెరిగి రూ.1,028 గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 5.32శాతం లాభంతో రూ.995.75 వద్ద స్థిరపడింది.



## మతి స్థిమితం లేని వ్యక్తి మృతదేహం లభ్యం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 7 రాయికల్ పట్టణానికి చెందిన దాసరి చిన్న నర్సయ్య(70) అను వ్యక్తి జ్ఞాపకశక్తి కోల్పోయి తేదీ 04-02-2024 రోజున ఉదయం ఇంటి నుండి వెళ్ళిపోగా అతని మీద అదృశ్య కేసు నమోదు అయింది. బుధవారం రోజున పగలు సమయంలో అతని శవం రాయికల్ గ్రామ శివారున గల జన్మాయి చెరువు నందు దొరికినది. చిన్న నర్సయ్య మతి స్థిమితం సరిగా లేక ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయాడని అతని భార్య దాసరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.



## బాల్క సుమన్ అహంకార పూరిత విధానాలు శోచనీయం

మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అహంకారపూరిత విధానాల తోనే గత శాసనసభ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ ప్రజలు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, బాల్క సుమన్ ను బొంద పెట్టారని,అయినా సుమన్ బుద్ధి తెచ్చుకోకుండా ఇంకా అహంకార పూరిత విధానాలు అవలంబించడం శోచనీయమని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు రాంశెట్టి నరేందర్, మిట్ట సూర్యనారాయణ తెలిపారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియాలోని కేకే 5గనిపై ఎమ్మెల్యే బాల్క సుమన్ అహంకార పూరిత విధాలను నిరసిస్తూ సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెంపుడు కుక్క అయిన బాల్క సుమన్ కుక్కలాగా అరుపులు అరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పు చూపిస్తూ, అనరాని మాటలు అనడం హేయమైన చర్య అని, ఇది అతని అహంకార ధోరణికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. ఇటువంటి చర్యల వలన బిఆర్ఎస్ పార్టీ, వారి నాయకత్వం ప్రజల్లో చులకన అవడం తప్ప ఒరిగేదేమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూరు ఎమ్మెల్యేగా ఉండి, అభివృద్ధిని మరిచి, దోపిడికి పాల్పడి, చెన్నూరు నియోజకవర్గ సొత్తును కాజేసిన గజదొంగ అని విమర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి, ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డిని అవమానించడమంటే రాజ్యాంగాన్ని అవమానించినట్లేనని,వెంటనే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ వాక్యాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియుసి శ్రేణులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారని, వెంటనే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు భీమరపు సదయ్య, హనుమాన్ల రాజేంద్రప్రసాద్, కృష్ణమోహన్, కొత్త తిరుపతి, రాజకుమార్, భూమయ్య, దేవేందర్, రమేష్ నాయక్, జనార్ధన్ లు పాల్గొన్నారు.



## చదరంగం పోటీలను విజయవంతం చేయండి

మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర చెస్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య,టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ రవీందర్ లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 11న ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈపోటీలు నిర్వహించడం జరుగుతుందని, పోటీలో గెలుపొందిన విజేతలకు 5వేల రూపాయల నగదు బహుమతి అందజేయడంతో పాటు ఏజ్ గ్రూప్ నందు 9,11,13,15 సంవత్సరాలలోపు బాల బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని వివరించారు.పోటీలో పాల్గొనేందుకు సీనియర్లు 150 రూపాయలు, జూనియర్లు 100రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు చీఫ్ ఆర్బిటర్ అంబాలా కల్పనా సెల్ నెంబర్ 9030885774, 8978146456 లను సంప్రదించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి ఆదివారం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి నైపుణ్యం కలిగిన చదరంగం కీరకారులకు ఓపెనింగ్ లతో కూడిన ఆటను అలవర్చుకునే విధంగా జిల్లా ర్యాంకింగ్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు.



## ప్రజా గొంతుకనై ప్రజా పాలనపై చర్చిస్తా

### ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

### విద్యా రంగ సమస్యలపై చర్చిస్తా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 7... రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చించి ప్రతిపక్ష పాత్ర పోషిస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తార్నాకలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో కలసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలను మరిచారని ప్రజాపాలనను మరిచి ఢిల్లీకి వెళ్లడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఆయన ఢిల్లీకి సూట్ కేసులను తీసుకెళ్లే శ్రద్ధ ప్రజలపై లేదన్నారు. ఢిల్లీకి వెళ్లాలంటే సొంత పార్టీ ఫ్లైట్లో వెళ్లాలని ఇలా ప్రజాధనాన్ని వృధా చేయొద్దని హితవు పలికారు. రెండు పార్టీల వారు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. అనంతరం ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ టీచర్స్ ఎమ్మెల్సీగా తాను విద్యారంగ సమస్యలపై చర్చిస్తానన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్స్ లేవని టీచర్లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బాలికలు స్కూళ్లలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన మన ఊరి మనబడి కార్యక్రమం లో చేపట్టిన పనులు ఎక్కడికక్క డే ఉన్నాయని చెప్పారు. రెండు పార్టీల వారు పవర్ గురించి ఆలోచిస్తున్నారు తప్ప ప్రశ్నించాలని ఎవరు ఆలోచించడం లేదన్నారు.



## జోగన్ పల్లి లో తెలంగాణ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 7తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం రోజున కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో ప్రారంభించారు.గ్రామ పంచాయతీ నుండి ర్యాలీగా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 7వ నుండి 15వ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు,అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా అవగాహన కల్పిస్తారనీ, శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ భవనాల తొలగింపు, ఉపయోగపడని బావులను పూడ్చివేయడం,రోడ్లు,ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచడం,ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం వంటి పనులు చేపడుతారు.మురుగు కాలువల్లో వ్యర్థపు నీరు నిల్వ ఉండకుండా పూడిక తీయడం, వీధుల్లో గుంతలను పూడ్చడం, దోమలు వృద్ధి చెందకుండా రసాయనం పిచికారీ చేయడం వంటివి స్పెషల్ డ్రైవ్‌లో చేయనున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హకీమ్,కరోబార్ అంజయ్య,డాక్టర్ ప్రతిష్ట ,అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి,లక్ష్మి,వనజ ,ఆశ వర్కర్ శ్వేత,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సైధు గంగాధర్, ఇంద్రాల హరీష్,ఇంద్రాల అశోక్,కొమ్ము శంకర్, పంచాయతీ సిబ్బంది శ్రీధర్,గంగారెడ్డి పాల్గొన్నారు.



## ఈనెల 16న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ లో మున్సిపల్ కార్మికులు సమ్మె కరపత్రం కార్మికులతో విడుదల

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 7

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారిరాములు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16 న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు కార్మిక వర్గానికి పులిపించారు.బుధవారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ వర్కర్స్ తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు నిండిన కార్మిక వర్గానికి చేసింది ఏమీ లేదన్నారు బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు చేపడుతూ నలభై చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించించి కాంట్రాక్ట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవరిస్తుందన్నారుకనీస వేతనాలు జీవోలు అమలు చేయటం లేదు12 గంటల పని విధానానికి ప్రవేశపెట్టిందన్నారు సుప్రీంకోర్టులో తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలికనీస వేతనం 26,000 కనీస పెన్షన్ 10000 చెల్లించాలి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి ప్రతి నెల 5వ తేదీ లోపే జితాలు ఇవ్వాలని జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగేదేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో రైతులు కార్మికులు మున్సిపల్ బీడీ హమాలీ అంగన్వాడిఆశ వర్కర్స్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను వైఫల్యాలను ఎండగడతామని అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండి ఉస్మాన్ చిట్యాల రాజకుమార్ తెడ్డు సాయిలు రాగుట్ల సాయికుమార్ గంగారం సుగుణ నరసింహులు రవి రమేష్ తదితరులు పాల్గొన్నారు



## రాయికల్ మున్సిపల్ లో గత 2021 నుండి వచ్చిన నిధులు ఖర్చుల వివరాలు తెలపాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 7బిజెపి ఫ్లోర్ లీడర్ కల్లెడ సునీత ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ కి మున్సిపల్ లో గత 2021 నుండి 2022 వరకు మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు ఖర్చు చేసిన డీజిల్ మరియు పెట్రోల్ బిల్లుల వివరాలు అలాగే పట్టణ ప్రగతి హరితహారం నిధుల యొక్క వివరాలు చేసిన ఖర్చు చెల్లించిన బిల్లులు మరియు టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి చెల్లించిన చెక్కుల వివరాలు అలాగే మున్సిపల్ పరిధిలోని మియ వాక్ నర్సరీలలో వేసిన బోర్ల వివరాలు అలాగే నీటి సంపుల వివరాలు వాటికి చెల్లించిన చెక్కుల వివరాలు 2021 నుండి 2022 డిసెంబర్ వరకు పూర్తి వివరాలు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ గారికి రాతపూర్వక సమాచారాన్ని కోరడం జరిగింది. వీటిపై మరియు రాయికల్ మున్సిపల్ పనులపి ఎంక్వైరీ జరిపించాలని కోరడం జరిగింది. గత 3-11-2022 నాడు కోరిన నీటికి ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంపై అధికారులకు అలాగే కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి నాయకులు కురుమ మల్లారెడ్డి గంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గుత్తా అమిత్ రెడ్డి



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి శ్రీధర్ (24) హైదరాబాదులోని కొయ్యడ దగ్గర యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది, విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఈరోజు శ్రీధర్ మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు మృతుని కుటుంబ సభ్యులకు 15,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్, జన్నపాల శ్రీను, మాజీ వార్డ్ మెంబర్ దుబ్బ గోపాల్ మర్రి యాదగిరి, రమేష్, సురేష్, సోమనబోయిన మహేష్ , రూపని నరసింహ శివ తదితరులు పాల్గొన్నారు



## బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 07

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బాల్య మిత్రుడు గోగు కుమార్ ప్రాణాంతకరమైన గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడన్న విషయాన్ని తెలుసుకున్న బాల్య మిత్రులు బాల్య మిత్రునికి పదవ తరగతి చెందిన 2002-03 బ్యాచ్ కి చెందిన మిత్రులు మేము సైతం బాల్య మిత్రునికి అండగా ఉంటామని నిరూపించారు.అతని వైద్య ఖర్చుల నిమిత్తం 50000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.బాల్య మిత్రునికి సహాయం చేసిన ఆనందంలోనే కాదు ఆపదలో కూడా తోడుంటామని బాల్యమిత్రులు నిరూపించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ బాబా, ధ్యానబోయిన స్వామి, మిర్యాల శ్రీనివాస్, బొల్లు వలి భాష, రామకృష్ణ, కాలనీవాసులు బత్తిని బాలిశెట్టి బల్గూరి నరేష్ రెడ్డి వనం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 07యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన శివరాత్రి పార్వతమ్మ మృతి చెందడం జరిగినది.ఈ విషయాన్ని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకొని ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలిమినేట్ జంగారెడ్డి వారి కుటుంబానికి 5000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఎజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రామాజీపేట్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 7రాయికల్ మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల కు చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి వార్షిక పరీక్షలు బాగా వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని పూర్వ విద్యార్థి అయిన కాంగ్రెస్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కండ్లపెల్లి సాయికుమార్ సరస్వతి మాత చిత్రపటం గల పరీక్షా ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్ లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు, టైన్ బై టెన్ రిజల్ట్స్ సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. దాతను ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు బెజ్జంకి మోహన్, జకిలేటి హరీష్ రావు, ఆర్.యు.పి.పి.టీ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, తెనుగు రమేష్ , తంగళ్ళపెల్లి సతీష్, విజయ్, బూసి రమ, అంజుం బేగం, మైస శేఖర్, ప్రతాప్, అనీల్ లు అభినందించారు.





## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7:-( వార్త మిర్రర్) ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను మిర్యాలగూడ మండలం తడకమళ్ల, యాద్గర్ పల్లి గ్రామాల్లో బుధవారం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ వ్యాధికి కారణం దోమలు అధికంగా ఉండటమే అన్నారు. దోమలు నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక్కటే మార్గం ప్రతిఒక్కరూ అధికారులు , పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా బాధ్యతయుతంగా ఉండి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలోనే పరిశుభ్రంగా ఉండే ఉత్తమ గ్రామపంచాయతీలను ఎంపిక చేసి ఆ పంచాయతీకి ప్రత్యేక బహుమతి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలోని 46 గ్రామపంచాయతిలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి.చెన్నయ్య, తహసీల్దార్ ఎన్. హరిబాబు, ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపిపి అమరావతి సైదులు, ఎంపీటీసీలు సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## ప్రత్యేక అధికారికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించిన ఎంపీటీసీ గోవిందుల లావణ్య-జలపతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 7

గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా నియమించబడిన గొల్లపల్లి మండల ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ లక్ష్మి ప్రసన్న కు గ్రామపంచాయతీలో ఎంపీటీసీ గోవిందుల లావణ్య-జలపతి స్వాగతం చెబుతూ ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామంలోవచ్చే వేసవికాలంలో త్రాగునీరు అందించేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని గ్రామానికి త్రాగునీరు కొరత లేకుండాచూడాలని చూచించారు. గ్రామంలో ఉన్న గ్రామ పంచాయతీకి సంబందించిన మంచి నీటి బావులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జీవన్, అంగన్వాడీ టీచర్లు స్వప్న, తిరుమల, ఆశ వర్కర్లు లక్ష్మీ, రాధ వివోలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అక్రమ కట్టడాలకు టౌన్ ప్లాన్ అధికారుల అండ



( వార్త మిర్రర్ ) మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అడ్డు అదుపు లేకుండా జి ప్లస్ వన్ పర్మిషన్ తీసుకొని సెల్లార్ తొవ్వుతూ జి ప్లస్ వన్ జి ప్లస్ టు జి ప్లస్ త్రీ జి ప్లస్ ఫోర్ జి ప్లస్ ఫైవ్ గా కట్టడాలను అక్రమంగా కడుతున్నారు ఈ పర్మిషన్ లేని కట్టడాలపై ఎన్నోసార్లు బడంగ్పేట్ మరియు బాలాపూర్ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేకపోవడంతో



ం ో జు ం ో జు వ్ ట్ట గొ డ ు గ ు ల్లా వెలుస్తున్న అక్రమ కట్టడాలు నిర్మానాలను బడంగ్పేట్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి సుదర్శన్ బాబు గారి ఆదేశాల మేరకు ఎస్సీ ఆర్ పి ఎస్ స్టేట్ యూత్ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘం మహేష్ వారి సంఘ సభ్యులతో ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి మరియు కందుకూర్ ఆర్డీవో వారికి ఈ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగే అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



## ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి

### రాచకొండ రైతు యాదయ్య

### సీఎం సారూ న్యాయం చేయాలనీ వేడుకోలు

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండల రాచకొండ ప్రాంతం తుంబావి తండా కు చెందిన నల్లబోతు యాదయ్య కు 273 సర్వే నంబర్ లో అసైండ్ కింద కొంత భూ పట్టా కల్గి ఉన్నాడు. రక్తం తో స్వేద్యాని చిందించి పంటపోలంగా చేసి వరి పంటను సాగు చేస్తూ జీవిస్తున్నాడు. ధరణి వ్యవస్థ లో నిషేధిత జాబితా లోకి వచ్చిన అట్టి భూమికి ఫారెస్ట్ అధికారుల వేధింపులు, కేసులతో చితిపోతున్న జీవనదారమైన భూమిని వదులుకోలేక కష్టాలను కన్నీళను అధిగమిస్తూనే అ రైతు ముందుకు సాగుతూన్నాడు. ప్రస్తుతం దిన దినం భూగర్భ జలాలు అడుగంటి బోరు బావి వట్టిపోయింది. ప్రెస్సింగ్ చేద్దామంటే ఫారెస్ట్ అధికారులు బోరు బండి యజమానులకు నోటీసు లు ఇవ్వడంతో ఎవ్వరు ముందుకు రాని పరిస్థితి. శ్రమతో పాటుగా లక్షరుపాయల పెట్టుబడి తో సాగు చేసిన వరి పంట ప్రస్తుతం పిలిక దశలో, కరకు దశలో ఉంది, పొలానికి నీరందక వారం గడుస్తోంది. వేసవి ఎండలు ఎక్కువ అవుతున్నందున పోలమంతా నేర్రలు చాచి నీళ్ళకోసం నోరేళ్లబెట్టింది. రైతు బాధను ఎవ్వరికీ చెప్పుకోవాలో తెలియక ఎండుతున్న పొలాని చూసి అ రైతు బరువెక్కిన గుండెతో తల్లాడిల్లుతున్నాడు. పాపం వరి చేనుకు ఏమి తెలుసు అందరి ఆకలిని తీర్చడం తప్ప ఫారెస్ట్ చట్టాలు , రెంజర్, బిట్ అధికారుల కుట్రలకు బలై పోతామని. నారు పోసినవాడు నీరు పోయక పోతడా అని కోటి ఆశలతో ఎదురుచూస్తూ ఉంది అ వరి పైరు. ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ భూములంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకొవాలని పాలకులను రైతు యాదయ్య వేడుకుంటున్నాడు.



## విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 7జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండలంలో విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. నీటి సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ అనే అంశంల పై వ్యాస రచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి, జిల్లా స్థాయి కి ఎంపిక చేశారు .ఉపన్యాసం లో బొడ్డుపల్లి రక్షిత(భూపతిపూర్ ఉన్నత పాఠశాల), పాటల పోటీలో డి. విద్యుష (కాస్తురా భా గాంధీ పాఠశాల)పెయింటింగ్ లో ఎం. హంపి (బాలికల ఉన్నత పాఠశాల రాయికల్ ), కవిత్వం లో పి. లాస్యప్రియ (ఉప్పు మడుగు కస్తూరి భా గాంధీ పాఠశాల)లు ఈ నెల 10 న జగిత్యాల లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యయులు శ్రీనివాస్,పొన్నం రమేష్, బొల్లె చిన్నయ్య, పద్మ,రాపర్తి నర్సయ్య,చేరకు మహేశ్వర శర్మ,విజయ్ కుమార్, గిరిధర్,శివరాం,మండలంలోని 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం
## ఎంపీటీసీ - నర్రి పావని - నరసింహ

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :

నారాయణపూర్ మండల సర్వేల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కట్టెల గాలయ్య ఇటీవలే గుండెపోటుతో మరణించినాడు. వారి దశదిన కర్మ కార్యక్రమానికి 50కేజీ బియ్యం ఆర్థిక సాయంగా అందజేసిన చేసిన సర్వేల్ ఎంపీటీసీ-2 నర్రి పావని నర్సింహ. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి , ఎంపీటీసీ ఈసం యాదయ్య , జిల్లా నాయకులు నలపరాజు స్వామి , మండల ఉపాధ్యక్షులు నలపరాజు నర్సింహ , బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ , గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల జంగయ్య గౌడ్ , వెనూముల జగన్ రెడ్డి , వర్ధం నాగార్జున , సీత రామ్ రెడ్డి , బోయ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎనిమియా ముక్త్ తెలంగాణ కింద
## విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7:-( వార్త మిర్రర్) రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బిఎస్కె) కింద పాఠశాలల, జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. మిర్యాలగూడ మండలంలోనిఅవంతిపురం ప్రభుత్వ బధిర ఆశ్రమ పాఠశాల, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, తదితర పాఠశాలలో ఆర్బిఎస్కె ఇంచార్జి, వైద్యాధికారులు డాక్టర్ నితిన్ ప్రసాద్ రాయ్, డాక్టర్ మసీహ ఆధ్వర్యంలో వైద్య రక్త పరీక్షలు నిర్వహించారు. రక్త హీనత ఉన్న విద్యార్థులను గుర్తించి ఉచితంగా ఐరన్ మాత్రలు అందజేశారు. తీవ్ర ఐరన్ లోపమున్న బాలలను జిల్లా కేంద్ర ఆసుపత్రికి రెఫెర్ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయశ్రీ, పాఠశాలల, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



## బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కు చెందిన 1988-89 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. వారితో కలిసి చదివిన, చిట్యాల పట్టణానికి చెందిన నూనె శ్రీనివాస్ అనారోగ్యానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక అతను చికిత్స చేయించుకోడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి 10.000 వేల రూపాయలు బాల్య మిత్రులందరూ కలిసి ఆర్థిక సహాయం చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. స్థానికంగా ఉన్నవారితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు కూడా బుధవారం చిట్యాల కు విచ్చేసి నూనె శ్రీనివాస్ ఇంటికి వెళ్లి, అతనికి ధైర్యం చెప్పి, పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి దశరథ రెడ్డి, గంజి వెంకటేశం, చిరుమర్తి యాదయ్య,ఏళ్ల వెంకన్న, కూరెళ్ల యాదయ్య, పల్లె వెంకన్న ఏల మల్లేష్, దాడి అరుణ, గడ్డం వరలక్ష్మి, కోడి జానకి తదితరులు పాల్గొన్నారు.



## నాచారంలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి07:32 కోట్ల రూపాయల వ్యయంతో గత ప్రభుత్వ హయాంలో హెచ్ఎంటి పెద్ద చెరువు పై నిర్మించిన 17.5 ఎమ్మెడీ సామర్థ్యం కలిగిన ఎస్టిపి ఎన్నికల కోడ్ రావడంతో గత ప్రభుత్వం ప్రారంభించలేకపోయింది.త్వరగా ప్రారంభించి ఉపయోగంలోకి తేవాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జనతో కలిసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎస్టీపీని అధికారులతో కలిసి పరిశీలించారు. మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు ప్రారంభిస్తే హెచ్ఎంటి నగర్ చెరువులోకి వచ్చి చేరుతున్న కలుషిత మురుగునీరు శుద్ధి చేయడంతో చెరువులో గుర్రపు డెక్క పెరగడం తగ్గుతుందన్నారు.అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లో దోమల బెడద కూడా తగ్గుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్రహ్మణ్యం,డీజీఎం నాగేశ్వరరావు,బారాసా నాయకులు,కార్యకర్తలు, హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,సరస్వతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో సీకే గార్డెన్ అక్రమ నిర్మాణం కూల్చివేత

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి07:సర్కిల్ పరిధిలోని నాచారం డివిజన్లో నిబంధనలకు విరుద్ధంగా ఈ గార్డెన్ చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని బుధవారం కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు.డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కు పాదం మోపారు. అనుమతులు లేకుండా చేపట్టే ఎలాంటి అక్రమ నిర్మాణాలైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఏసిపి గిరిరాజ్ హెచ్చరించారు.రాఘవేంద్ర నగర్ కాలనీలోని సి కె గార్డెన్ అక్రమ నిర్మాణం పై ప్రజావాణిలో పలు ఫిర్యాదులు అందాయి.నిబంధన మేరకే నిర్మాణాలు చేపట్టాలని లేనిపక్షంలో సమస్యలు తప్పవని ఏసిపి గిరిరాజ్ తెలిపారు.సుమారు 1000 గజాల స్థలంలో నిర్మించిన కట్టడాలను అధికారులు, సిబ్బంది పోలీసు బందోబస్తు మధ్యన కూల్చివేతలు చేపట్టారు.రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు నామమాత్రపు కూల్చివేతలతో వెనుదిరిగారని స్థానికులు అధికారుల పనితీరును శంకిస్తున్నారు.కూల్చివేతలను స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ భర్త సాయి జన్ శేకర్ అడ్డుకున్నారు.అధికారులకు సాయి జన్ శేఖర్ మధ్యన తీవ్ర వాగ్వాదం జరిగింది.ఓ దశలో ఏసీపీని బెదిరించినట్లు తెలుస్తోంది.రిటైర్మెంట్కు దగ్గరలో ఉన్నావ్,పనిచేయడం ఇష్టం లేదనుకుంటా,ఎక్కువ రోజులు ఉండలేవు అంటూ హెచ్చరించినట్లు సమాచారం.అక్రమ నిర్మాణాపై తాను ఫిర్యాదు చేస్తా వాటిపైన చర్యలు తీసుకోవాలని సాయి జన శేఖర్ చెప్పడంతో ఫిర్యాదు చేయండి తప్పకుండా మా పని మేము చేస్తాం చర్యలు తీసుకుంటామని ఏసిపి గిరిరాజ్ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏసిపి గిరిరాజ్,నాక్ ఇంజనీర్ అశ్విని,యోగి,చైర్మన్లు రాజు,గంగాధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అక్రమ నిర్మాణానికి15



లక్షల రూపాయల డీల్... రాఘవేంద్ర కాలనీలో సి కె గార్డెన్ అక్రమ నిర్మాణానికి స్థానిక నాయకుడు ఒకరు అంతా తానే చూసుకుంటానని15 లక్షల రూపాయల డీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం.నిబంధనలు గిబంధనలు జాంతానై,మనదే ఫుల్ హవా, నేనున్నానంటూ అక్రమ నిర్మాణాన్ని ఆ నాయకుడు ప్రోత్సహించినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.ఆ నాయకుడ్ని నమ్ముకున్న నిర్మాణదారుడు15 లక్షల రూపాయల డీల్ తో పాటు కూల్చివేతలతో అదనంగా 20 లక్షల రూపాయల వరకు నష్టపోయినట్లు స్థానికంగా హాట్ టాపిక్ నడుస్తోంది.

## కరీంనగర్,మెదక్ జిల్లాల
## పార్లమెంట్ ఇంచార్జి గా శానగొండ శ్రావణ్ కుమార్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం తరపున కరీంనగర్,మెదక్ పార్లమెంటు స్థానాలకు ఎన్నికల ఇంచార్జిగా బెజ్జంకి మండలం చీలాపూర్ గ్రామానికి చెందిన శానగొండ శ్రవణ్ కుమార్ సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్.ఆర్టీఐ అధ్యక్షుడిని నియమించినట్లు యువజన కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సల్ల నరేష్ కుమార్ ఆదేశాలు జారీచేశారు.రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని శ్రవణ్ కుమార్ కి సల్ల నరేష్ సూచించారు.ఈ సందర్భంగా శానగొండ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకముతో అప్పజెప్పిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారములో పాల్గొని అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని అన్నారు.తనకు ఈ అవకాశం రావడంతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం రాష్ట్ర చైర్మన్ సల్ల నరేష్,బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## సంస్థాన్ నారాయణపురం మండల
## ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక
## అధ్యక్షునిగా - ఓరుగంటి లింగస్వామి
## ప్రధాన కార్యదర్శి- చిలువేరు శంకర్

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్ :నారాయణపుర్ మండల కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున మండల సమావేశం నిర్వహించడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భీమిడి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల నూతన అధ్యక్షునిగా ఓరుగంటి లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శంకర్, కోశాధికారిగా చిలువేరు శేఖర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింద. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు, మండల కమిటీ మాజీ అధ్యక్షులు, మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.



## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం
## చేసే విధంగా కృషి చేయాలని బీసీ మంత్రిని కోరిన తెలంగాణ
## రజక రిజర్వేషన్ సమితి
## బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కి పుష్పగుచ్ఛం
## అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన గోపి రజక

హైదరాబాద్,వార్త మిర్రర్:హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సెక్రటేరియట్ చాంబర్ లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగ్ రావు ,రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహ,రాష్ట్ర యూత్ కార్యదర్శి కొండ్రాతి రమేష్.రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ తమరు ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్ లో బీసీల సమస్యలపై గళం ఎత్తున ఏకైక బీసీ బిడ్డగా ,గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీసీల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన సందర్భాలు చాలా ఉన్నాయని అలాంటి అనుభవం ఉన్న బిసి బిడ్డగా బీసీ సంక్షేమశాఖ మంత్రిగా పనిచేస్తున్నందుకు హర్షిస్తున్నాం.తమరు అసెంబ్లీలో రజక కులస్తుల స్థితిగతులపై ,సమాజంలో ఎదుర్కొంటున్న వివక్షత గురించి ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా తమరు మా పక్షాన నిలబడి అసెంబ్లీలో మాట్లాడి న్యాయం చేయాలని అలా చేస్తే యావత్తు రజక జాతి తమరికి రుణపడి ఉంటుందని చెబుతూ సమగ్రమైన సమాచారాన్ని మెమోరండం రూపంలో అందించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి 2016 లో కోడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో రజక కులస్తుల సంక్షేమ పథకాల ప్రస్తావనతో పాటు ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని అసెంబ్లీలో మాట్లాడిన వీడియోను బీసీ మంత్రికి సూచించడం జరిగింది. అదేవిధంగా దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశంలో ఉన్న ధోబీల పరిస్థితిని అధ్యాయనం చేసి అర్థం చేసుకొని 56/1984 ఆర్డినెన్స్ తీసుకురావడంతో నేడు 18 రాష్ట్రాలలోని రజక కులస్తులు అన్ని రంగాల్లో ముందున్నారు కాని యావత్తు దేశంలో ఒకే కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మిగతా 11 రాష్ట్రాలలో భిన్న రిజర్వేషన్లు ఉండటం బాధాకరమని గోపి రజక తన ఆవేదనను బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దగ్గర విన్నవించారు.



## సేవాలాల్ జయంతి ఫిబ్రవరి
## 15 సెలవుదినంగా ప్రకటించాలి భూక్య సంతోష్ నాయక్
## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో
## ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని వినతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసచివాలయంలో లంబాడి హక్కుల పోర సమితి ఆధ్వర్యంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలన్న సహకారంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని లంబాడి ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజు యొక్క జయంతి ఫిబ్రవరి 15 సెలవుదినంగా ప్రకటించి, యాదాద్రి పుణ్యక్షేత్రంలో బంజారా భవన్ నిర్మించుట గురించి వినతిపత్రం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్, రాష్ట్ర నాయకులు దిరావత్ రవి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా నాయకులు సముదర్ నాయక్లితదితరులు పాల్గొన్నారు



## స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన
## పి. సత్యనారాయణ రెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7

కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. సత్యనారాయణ రెడ్డి బుధవారం రోజున సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ లో మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ని కలసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా అనురాధ ఐపీఎస్ అభినందించిగంజాయి,ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిఘా పెంచాలని తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట జూదం ఎలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు.



## నామమాత్రంగా సర్వే నిర్వహించిన భూసర్వే అధికారులు
## -కేవలం 10 నిమిషాల్లోనే 114 సర్వే నెంబర్ లో సర్వే పూర్తి
## -సర్వేపై పలు అనుమానాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 07చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని 113,114 సర్వే నెంబర్ల లో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది అక్రమ దారులు ఆక్రమించారని గత వారం రోజులుగా చౌటుప్పల్ మండలం జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమిని కాపాడాలని ఈనెల 5న ఆర్డీవో జగన్నాధరావుకు వినతి పత్రాన్ని అందించారు.6వ తేదీన ఎమ్మార్వో హరికృష్ణకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఈనెల7 బుధవారం సర్వే నిర్వాహణ అధికారులు అక్కడికి వచ్చి కేవలం పది నిమిషాల్లోనే తూతూ మంత్రంగా 114 సర్వే నిర్వహించి వెళ్లిపోవడంపై ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడి హద్దులు నిర్ణయించవలసిన అధికారులే నిర్లక్ష్యం వహించడంపై దీని వెనక కుట్ర కోణాలు దాగి ఉన్నాయనే అనుమానాలను ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. గతంలో ఇదే సర్వే నెంబర్లలో ఆర్డీవో జగన్నాధ రావు సమక్షంలో సర్వే అధికారులు సర్వే నిర్వహించి హద్దులను గుర్తించి కడీలను నాటించడం జరిగింది. కానీ రెండు రోజులు తిరగకముందే అధికారులు నాటిన కడిరాళ్లను గుర్తుతెలియని వ్యక్తులు తీసి పారేశారు. దీనిని బట్టి కావాలనే కొంతమంది భూకబ్జాదారులు కుట్రలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజా ఉపయోగల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కాపాడి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూమికి రక్షణకంచే ఏర్పాటు చేసి అక్కడ ప్రభుత్వ భూమి అని చెప్పే విధంగా చూపిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆక్రమణదారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.




## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### -జర్నలిస్టుల దీక్షను విరమింపజేసిన ఆర్డీవో జగన్నాథరావు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 07గత 6 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన స్థానిక చౌటుప్పల మండల పాత్రికేయులకు ఆరవ రోజు నిమ్మరసం ఇచ్చి ఆర్ డి ఓ జగన్నాథ రావు దీక్షను విలేకరుల చేత బుధవారం విరమింప జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు, జర్నలిస్టులకు ఇచ్చేందుకు స్థల సేకరణ కోసం ప్రభుత్వ భూములను సర్వే చేయించడం జరిగింది. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు అందేలా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ కుక్కల లింగయ్య మరణం పార్టీకి తీరని లోటు

### మాజీ ఎమ్మెల్సీ చేరిపల్లి సీతారాములు

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :కామ్రేడ్ కుక్కల లింగయ్య మరణం పార్టీకి తీరని లోటని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ చేరిపల్లి సీతారాములు అన్నారు. కుక్కల లింగయ్య సంతాప సభ వారి స్వగృహం వావిల్లపల్లీ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరిపల్లి సీతారాములు గారు,జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ హాజరయ్యారు.కుక్కల లింగయ్య 1985 నుండి సిపిఎం పార్టీలో చేరిన నుండి మరణించేంతవరకు ఏర్రజెండని తన బుజాల మీద మోస్తూ గ్రామంలో గానీ మండలంలో గానీ చదువు జాత,గీత కార్మికుల సమస్యలపై పోరాడుతు,పార్టీ నిర్మాణం కోసం అహ్నిశలూ కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ కుక్కల లింగయ్య .సీతారాములు మాట్లాడుతూ మంచి కమ్యూనిస్ట్ ,నిరాడంబరుడు,మంచికి మారుపేరుగా నిలిచిన వ్యక్తి కామ్రేడ్ కుక్కల లింగయ్య , ఏ ఎర్రజెండా కోసం అయితే పనిచేసిండో మనం అంత ఆయన ఆశయ సాధనలో మనం అంత బాగ్యసమ్యులు కావాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం ,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దొనురి నర్సిరెడ్డి ,ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ , సీపీఎం నారాయణపుర్ కార్యదర్శి పిఎసిఎస్ చైర్మన్ దొడ యాదవరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దోంతగొనీ అమరేందర్,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు ,గుంటోజు శ్రీనివాసాచారి,మండల కమిటీ సభ్యులు అయితరాజు గాలయ్య ,చింతకాయల నర్సింహ , గుంటోజు దర్శన్ చారీ ,పిట్ట రాములు , సిఐటియు మండల కార్యదర్శి కొంగరి మరయ్య. సీపీఎం నాయకులు గాజుల అంజయ్య,పంకర్ల యాదయ్య కర్నాటి రామచంద్రం, డివైఎఫ్ఐ నాయకులు గాజుల సురేష్,టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీరాములు ,వివిధ గ్రామాల నాయకులు,పార్టీ సభ్యులు,కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని

### మంత్రివర్గంలోకి తీసుకోవాలి అంటున్న. వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 07

తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గాన్ని విస్తరించి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు కోరారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల మున్సిపల్ కార్యాలయములో బుధవారము విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్కొ మంత్రికి మూడునాలుగు శాఖలున్నాయన్నారు. దీనితో నిర్వహణ, పర్యవేక్షణ,అభివృద్ధి ఇబ్బందిగా మారే ప్రమాదముందని తక్షణం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ చేపట్టి మంత్రి వర్గంలోకి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో ఒకేసారి గ్రాఫ్ పెరగడానికి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయమే కారణమన్న విషయాన్ని ఈ సందర్బంగా గమనించాలని ఆయన కోరారు. నిబద్దతగల నిజాయితీ గల నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని, మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కాంగ్రెస్ లో ఆ కుటుంబం మొదటి నుండి పనిచేస్తు ముందుకువచ్చిందని అనేక పదవుల్లో తమ సమర్దతను చాటుకుంటూ ప్రజల మెప్పు కోరి, ప్రజల మద్దతు కోరి ముందుకొచ్చిన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల ముందు పార్టీ అధిష్టానం మంత్రి వర్గంలోకి తప్పకుండ తీసుకుంటామని హామీ ఇచ్చింది. హామీ మేరకు తక్షణమే మంత్రివర్గ విస్తరణ చేపట్టి, మంత్రివర్గంలోకి రాజగోపాల్ రెడ్డి ని తీసుకోవాలని ఆయన కోరారు. ఎంపీ ఎన్నికల ముందే విస్తరణ చేపట్టలని, అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై భువనగిరి ఎంపీ భాద్యతలను, ఎన్నికల భాద్యతను అప్పజెప్పాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానం తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలో కుక్కలు, కోతుల బెడదతో ఇబ్బంది పడుతున్నారని నివారణ చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో ఉన్న బెల్టు షాపులకు చర్యలు తీసుకోవాలని నిర్వహించినట్లు తెలిపారు. బెల్ట్ శాపుల నివారణ కోసం వార్డుల వారిగా అవగాహన కార్యక్రమం చేపడతామని చెప్పారు. వేసవికాలం వస్తున్నందున మున్సిపాలిటీలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్స్ కొయ్యడ సైదులు, పోలోజు వనజ, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ, సందగళ్ళ విజయ, కాసర్ల మంజుల, అంతటి విజయలక్ష్మి లు పాల్గోన్నారు.



## స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు ఆసక్తి కనబరచాలి:ఎమ్మెల్యే.

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి07:చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీలోఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో నెల రోజులపాటు 30 మంది మహిళలు డిజైనర్ బ్లౌజెస్ కోర్స్ నేర్పించి కోర్స్ పుర్తి చేసిన వారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చేతుల మీదగా బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లడుతూ ఎం ఎస్ ఎం ఈ లు మన పొదుపులో అంతర్భాగమనీ, భారత ప్రభుత్వం అనేక ప్రయోజనాలను అందిస్తుందన్నారు. ఎం ఎస్ ఎం ఈ లు ఉపాధి అవకాశాలు,రుణాలు ఇస్తాయని మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అభయ అసోసియేషన్ ఫర్ ఎంప్లాయ్మెంట్ అఫ్ ఉమెన్ ఆర్గనైజ్ చేయగా ఎం ఎస్ ఎం ఈ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ రెడ్డి,మహేష్ గౌడ్,సుమతి,ఉష అభయ ప్రెసిడెంట్,శేషు,ఫౌండర్,పద్మా,అపర్ణ,ఇందిరా, సుచిత్రరెడ్డి,తులసి,అలివేణి,భాను,షకీలా తదితరులు పాల్గోన్నారు.



## మోత్కూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని

### జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 7

మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్.) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం నాడు ఈ మేరకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి( బి.ఆర్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏ.ఓ.జగన్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు పరిపాలన సౌలభ్యం కొరకు గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 5 మండలాలను కలిపి ఒక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిందని...నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తున్న క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా (ప్రసుతం) యాదాద్రి జిల్లాలో అంత్యంత వెనుకబడిన మండలమైన మోత్కూరు మొదట ప్రాధాన్యత ఇవ్వాలన్నారు..మండలాల వ్యవస్థ రానప్పుడు మోత్కూరు మండలం తాలూకా కేంద్రంగా కొనసాగినప్పటికీ నేటికి అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందన్నారు.ఇక్కడ రెవిన్యూ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల మోత్కూరు తో పాటు గుండాల , అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం) వేములకొండ, మోటకొండూరు అవసరమైతే అమ్మన్నబోలు మండలాన్ని యాదాద్రి జిల్లాలో చేర్చి మోత్కూరు రేవిన్యూ డివిజన్ చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు..రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లయితే మోత్కూరు నియోజకవర్గ కేంద్రం ఏర్పాటు తోపాటు పోస్ట్ మర్దర్ కేంద్రం పోలీస్ సర్కిల్ కార్యాలయం , 100 పడకల ఆసుపత్రి తో పాటు విద్య, వైద్య ,రవాణా మార్గం ప్రజలకు మంచి సౌకర్యం ఏర్పాటు కానుందని చెప్పారు.దశాబ్దకాలం కోరుతున్న ఈప్రాంతం ప్రజల చిరకాల ఆకాంక్ష ను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గుండు వెంకటనర్సు, గట్టురాజు కోమటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబానికి ఆర్థిక సాయం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 7రాయికల్ మండలం ధ్యావన పల్లి గ్రామానికి చెందిన మాలవత్ వెంకటేష్ అనే పాత్రికేయుడు ఇటీవల వాహన ప్రమాదానికి గురై తీవ్రమైన గాయాల పాలు అయ్యి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు, రాయికల్ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 24 వేల రూపాయలనుదస్తా లేఖరులు సింగిడి శంకరయ్య 10000, మహమ్మద్ రషీద్ 10000ఇమ్మడి విజయ్ కుమార్ 5000చౌద రపు సతీష్ 5000 కొండ కళ్యాణ్ 2000, తిరుమల శంకర్ 1000 ఇవ్వగా మరో ముగ్గురు వెయ్యి రూపాయల చొప్పున మొత్తం 36 వేల రూపాయల నగదు ను వెంకటేష్ సతీమణి కి ఆసుపత్రి దగ్గర అందజేశారు. వారిలో ప్రెస్ క్లబ్ జే ఏ సీ అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, కోశాధికారి మచ్చ శేఖర్ , కళ్లెం శ్రీనివాస్,యచామనేని కిరణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహణ వారోత్సవాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని గ్రామ పంచాయతీలలో (తేదీ :07-02-2024 నుండి తేదీ:15-02-2024 వరకు) ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ వారోత్సవాల కార్యక్రమాలను బుధవారం రోజు మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ప్రారంభించారు. గ్రామాల్లో వారోత్సవాలు సందర్భంగా ర్యాలీలు నిర్వహించి ప్రజలకు పారిశుద్ధ్య పనులపై అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో ఇంచార్జ్ ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ, లింగరాజుపల్లి గ్రామంలో ఎంపిఓ జూలురు పద్మావతి, తిమ్మాపురం గ్రామంలో ఐబీ డిఈఈ ఎం సునీల్ ప్రసాద్,కోరటికల్ గ్రామంలో పశు వైద్యాధికారి కె గిరి,ఖప్రాయపల్లి గ్రామంలో డిప్యూటీ తహశీల్దార్ సైఫిద్దీన్,తదితర గ్రామాల్లో తదితర గ్రామ ప్రత్యేక అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని అంతర్గత రోడ్లపైన ఉన్న చెత్తను తోలగించి రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చటం తొలిరోజు కార్యక్రమంలో బాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి ని సన్మానించిన

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండల కొత్తగూడెం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన డిప్యూటీ తహశీల్దార్ మమత , పంచాయతీ కార్యదర్శి యండి రపిక్ కు బొకే అందించి సాలువతో సన్మానం చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నీళ్ల జంగయ్య కురుమ, కురుమ యువ చైతన్య సమితి మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోడూరు అశోక్ కురుమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోనూరు రాఘవరెడ్డి, మండల నాయకులు కోడూరు బీరప్ప కురుమ ,తదితరులు ఉన్నారు.

## గంజాయి అమ్ముతున్న యువకులను పట్టుకున్న లిరైల్వే పోలీసులు

మిర్యాలగూడ ఫిబ్రవరి 7:-( వార్త మిర్రర్)చిల్లరగా గంజాయి అమ్ముతున్న యువకులను పట్టుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుందని మిర్యాలగూడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ జి.సతీష్ వర్మ తెలిపారు. పట్టణంలోని ఈదులగూడ, మిర్యాలగూడ ఈదలవుడకు చెందిన గొర్రెల సాయి శ్రీరామ్, వెంకటాద్రి పాలెం కు చెందిన కన్నెబోయిన గణేశ్వర్, గాజుల రాజు, గాజుల వంశీలు మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ వద్ద కొందరు వ్యక్తులకు గంజాయి అమ్ముతుండగా వారిని అదుపులోకి తీసుకొని 50 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా జ్యూడిషియల్ కస్టడీకి పంపినట్లు ఆయన తెలిపారు.



## మినీ అంగన్వాడీ టీచర్స్ కు మెయిన్ టీచర్స్

### పదోన్నతి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 29 మినీ అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ అంగన్వాడీ కేంద్రాలుగా స్థాయి పెరిగినందున, అందులో పనిచేస్తున్న 25 మంది మినీ అంగన్వాడీ టీచర్ లను టీచర్లుగా పదోన్నతి ధ్రువీకరణ పత్రాలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. సిడిపిఓ ఆర్.మమత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మినీ అంగన్వాడీ టీచర్ అధ్యక్షులు వరలక్ష్మి, సూపర్వైజర్లు రేవతి,నజ్మా బేగం, రాధిక, మాధవి, లీలా కుమారి, పద్మ, సుశీల, అభియాన్ బీసీ కవిత, జూనియర్ అసిస్టెంట్ రాములు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## డిఎల్డీఎ మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

## చేయండం వలన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదు

### "ఆత్మకూరు(ఎం)మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ.. కురెళ్ళ గ్రామానికి చెందిన డిఎల్డీఎ మాజీ చైర్మన్ మోతె పిచ్చి రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడంతో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ తెలంగాణ రాష్ట్రం సాదించిన పార్టీ గత పది సంవత్సరాల క్రితం పార్టీలో చేరిన పిచ్చి రెడ్డికి ఆలేరు అసెంబ్లీ మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి సహకారంతో డిఎల్డీఎ పదవి పోంది వారిని విమర్శించే స్థాయి పిచ్చి రెడ్డికి లేదని గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లోపాయికారీకంగా అమ్ముడు పోయి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి బుధవారం రోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానంటున్న పిచ్చిరెడ్డికి బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. పదవి వ్యామోహం ఉంటే కాంగ్రెస్ పార్టీలోకి పోయి.. బీఆర్ఎస్ పార్టీ మీద నిందలు వేయడం సరికాదు. ఆత్మకూరు మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో నీవు చేసిన పొరపాట్లు అందరికీ తెలుసు నీవు నీతో పాటు ఉన్న వారు ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయలేదు. పార్టీకి పని చేయలేదనిన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేషం గౌడ్,రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి గడ్డమీది రమేష్ గౌడ్, ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, కురెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, కురెళ్ళ మాజీ సర్పంచ్ ఉప్పల నర్సింహ, సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్, కురెళ్ళ రమేష్,కురెళ్ళ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొమ్ము నరేష్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరె వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం ధశరథ గౌడ్, కోరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్,నాతి రాజు గౌడ్,తిమ్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొమిరెల్లి నర్సిరెడ్డి, బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,గొడ్డటి శ్రీనివాస్ యాదవ్,వల్లాల రాములు,గట్టు విశాల్, గడ్డం సురేష్,కురెళ్ళ మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట పైకి ఈనెల11నుండి ఆటోలకు అనుమతి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆటో డ్రైవర్లు గత కొన్ని సంవత్సరాలుగా పడుతున్న బాధను తీసివేసి,వారి జీవనోపాధి తిరిగి కలిగించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన పేద ప్రజల పక్షపాతి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెల్పిన ఆటోల యాజమాన్యాలు.

## బాల్క సుమన్ మతిస్థిమితం లేక మాట్లాడుతున్నాడు

### "ఝుఖ్యఝుం్వతిక్చ క్షఝూపణ
### చ్వట్వాలి ఖఆట్ద్ మీడిఝూ కన్విఖ్ఞ=ఔ "



ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 : సీఎం రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల పల్లెర్ల సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని.బాల్క సుమన్ ఒళ్ళు దగ్గర పెట్టుకోని మాట్లాడితే మంచిదని.రేవంత్ రెడ్డి పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని అనుచితి వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని ముఖ్యమంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు.



## తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి బుధవారం రోజు తుంగతుర్తి టౌన్ లో తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ,స్థానిక మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ ,బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## గురువారం రోజు షబ్-ఎ-మెరాజ్ పండుగ సందర్భంగా తెలంగాణలో రేపు స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 : గురువారం రోజు తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు. వీరితో పాటు ఉద్యోగులకు కూడా సెలవులను ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది.గురువారం షబ్–ఎ–మెరాజ్ పండుగ. ఇది ముస్లింలు జరుపుకునే పండుగ. ఈ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది.



## జిల్లా కేంద్రం లో చోటుచేసుకున్న అమ్మాయిల జంట బలవన్మరణ ఘటన పై త్వరగా పూర్తి విచారణ చేపట్టి నిజాలు వెలికి తీయాలి

### కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కు మెమోరాండం అందజేసిన దండోరా

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యస్సి బాలికల వసతి గృహంలో భవ్య,వైష్ణవి విద్యార్థినుల జంట ఆత్మ హత్యలో అనుమానస్పదంగా ఉన్న విషయాలు హాస్టల్ లో జరుగు తున్న విషయాలు పూర్తిగా విచారణ చేపట్టాలని కారకులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలనే డిమాండ్ తో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి దండోరా ఆధ్వర్యంలో మెమోరాండం అందజేయడం జరిగింది.జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న వసతి గృహాల్లో నే రక్షణ లేకుండా ఉండటం ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం అత్యంత భాధాకరమైన విషయం అనిఇది బాలావన్మరణమా లేక హత్య నా అందుకు ఎటువంటి పరిస్థితులు దారి తీసాయో అధికారులు సిట్టింగ్ జడ్జ్ ద్వారా విచారణ జరిపాలని వసతి గృహాలో బలమైన రక్షణ చర్యలు చేపట్టాలని మృతుల కుటుంబాలకి 50 లక్షల ఎక్స్ గ్రేషియో, కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరడం జరిగింది.విచారణలో తాత్సరం చేస్తే దండోరా బలమైన ఉద్యమాన్ని నిర్మించి భాధితుల పక్షానా ఉద్యమిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఏమార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామ కృష్ణ మాదిగ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,యం యస్ పీ జిల్లా ఉపాధ్యక్షుడు కోళ్ల జహంగీర్ మాదిగ,జిల్లా కార్యదర్శి కుశంగుల కుమార్,మాజీ ఎం పి టి సి మందల బాల స్వామి మాదిగ, దుబ్బ లింగం మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 13న నిర్వహించే బారి బహిరంగ సభ స్థలాన్ని మాజీమంత్రితో కలిసి పరిశీలించిన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :

నల్లగొండలో కృష్ణ నది జలాల పరిరక్షణకై ఈ నెల 13 న బిఆర్ఎస్ పార్టీ నిర్వ హించే బారి బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా బుధవారం రోజు మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి సభ స్థలాన్ని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి , రవీందర్ నాయక్ , పరిశీలకులు రవీందర్ సింగ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెపహాడులో సిపిఐ నాయకులు సుంకరి రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని బీర్ల ఫౌండేషన్ ద్వారా 5000/- రూ ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లె పహాడ్ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు సుంకరి రాములు అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలన్న సహకారంతో బీర్ల ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లెపహాడు గ్రామ సిపిఐ నాయకులు, కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అల్లిపూర్ లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం రోజున రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ప్రారంభించారు.గ్రామ పంచాయతీ నుండి ర్యాలీగా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 7వ నుండి 15వ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్, తహసిల్దార్ ఖయ్యూం మాట్లాడుతూ పాఠశాలలు,అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా అవగాహన కల్పించారు శిథిలాస్థకు చేరిన ప్రభుత్వ భవనాల తొలగింపు, ఉపయోగపడని బావులను పూడ్చివేయడం,రోడ్లు,ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచడం,ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం వంటి పనులు చేపట్టాలని,మురుగు కాలువల్లో వ్యర్థపు నీరు నిల్వ ఉండకుండా పూడిక తీయడం, వీధుల్లో గుంతలను పూడ్చడం, దోమలు వృద్ధి చెందకుండా రసాయనం పిచికారీ చేయడం వంటివి స్పెషల్ డ్రైవ్‌లో చేయలన్నారు.ఈ కార్యక్రమంలోస్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మోర విజయలక్ష్మి వెంకటేశ్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, పాక్స్ ఛైర్మన్ రాజలింగం, కో ఆప్షన్ సభ్యుడు మోకీద్, సెక్రటరీ ఎం.ఎ అక్బర్, కారోబార్ రాజేందర్, అశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, మాజీ వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అపరిచిత వ్యక్తులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 7యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో అపరిచిత వ్యక్తులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని స్థానిక వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ అన్నారు.సైబర్ క్రైమ్ నేరాలు అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున పులిగిల్ల గ్రామాన్ని సందర్శించడం జరిగిందని,ఇటీవల కాలంలో దొంగతనాలు అధికంగా నమోదవుతున్న తరుణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఫలితం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆన్లైన్లో ఆటలు,లోన్ అందిస్తామని వచ్చే ఫోన్లోకి ఓటీపీలు చెప్పవద్దని,అలాగే దొంగతనాలు ఏ విధంగాజరుగుతున్నాయో వివరించడం జరిగింది.తదుపరి గ్రామస్థులతో కలిసి గ్రామంలోని కాలనీలలో పర్యటిస్తూ ఎలాంటి గొడవలు జరిగిన 100 నెంబర్ కు కాల్ చేసి తెలియపరచాలని వారు అన్నారు.



## బాల్క సుమన్ ఫోటో కి చెప్పు దెబ్బలు కొడుతున్నా తెలకపల్లి కాంగ్రెస్ నాయకులు

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి/07/24 బాల్క సుమన్ ను వెంటనే అరెస్టు చేయాలి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా కూడా బీఆర్ఎస్ నాయకులకు సిగ్గు రాలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు మండల కేంద్రంలో నెహ్రూ చౌరస్తా వద్ద పాల్గొని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరాసనగా బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అహంకారంతో మాట్లాడిన కేసీఆర్ వేసిన ఎంగిలి మెతుకులు తిని బతికే పెంపుడు కుక్క అయినా బాల్క సుమన్ ను వెంటనే అరెస్టు చేసి జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా వాళ్లు చేసిన మోసాలు దోపిడీ అరచాకలు బయటికి రావద్దని ప్రజలను మభ్య పెట్టడానికి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కేసీఆర్ పెంపుడు కుక్క అయినా బాల్క సుమన్ అహంకార మాటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చెప్పు చూపిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ను బీ ఆర్ఎస్ పార్టీ వాళ్లు ఎవరైనా సరే ఇలాంటివి అనుచిత వ్యాఖ్యలను మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు.రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేసి బిఆర్ఎస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు యాదయ్య బుచ్చిరెడ్డి బాల గౌడ్ నిరంజన్ మైనార్టీ నాయకులు కృషిదు ఎల్లస్వామి లక్ష్మయ్య మండల కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ అధికారులు గ్రామాలలో సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలి

### వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి సరఫరా పూర్తిగా అమలుపరచాలి

### ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ ఫిబ్రవరి 07 వార్త మిర్రర్ నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులు ప్రజా పాలనలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం నాడు దేవరకొండ పట్టణంలో స్థానిక సాయి శివ గార్డెన్లో దేవరకొండ నియోజకవర్గ పరిధిలో గల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే బాలునాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్తుతుల కారణంగా, నాగార్జున సాగర్ లో నీటి లభ్యత లేనందున తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు ముందు జాగ్రత్తతో ఉండాలని త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. అదే విధంగా గ్రామాలలో కల్పించిన మౌలిక సదుపాయాల గురించి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామాలలో పర్యటించి గుర్తించాలని తెలిపారు. తమ ప్రభుత్వం పారదర్శకతకు పెద్ద పీట వేస్తుందని, అధికారులందరూ జవాబుదారీతనంతో మెలగాలని సూచించారు. ప్రభుత్వం మినీ అంగన్వాడీలను ఇటీవల అంగన్వాడీ టీచర్ లుగా అప్ గ్రేడ్ చేసినందున వారికి అంగన్వాడీ టీచర్ లుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ లు, పీఏసీఎస్ చైర్మన్ లు, ఎంపీటీసీలు మరియు అధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని ఏఐవైఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం

డిండి ఫిబ్రవరి 07 వార్త మిర్రర్

డిండి మండలంలోని పీహెచ్సీ ప్రైమరీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ కు అంబులెన్స్ ను కేటాయించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కి మరియు జిల్లా వైద్యాధికారి, కలెక్టర్ కి అదేవిధంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. వారు ఎవరు కూడా డిండి మండలానికి అంబులెన్స్ ను కేటాయించలేదు. డిండి మండలం 765 జాతీయ రహదారిపై ఉండడం చేత ప్రతిరోజు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి మండల పరిధిలోని గ్రామాలలో పాముకాటుకు గురైన ప్రసవ సమయంలో గర్భిణీలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఆరోగ్యం వికటించిన సమయాల్లో హాస్పిటల్ కి వెళ్ళేసరికి ప్రాణాలు కోల్పోతున్నారు. దిండి మండలానికి అంబులెన్స్ కేటాయించి మండల ప్రజల ప్రాణాలను కాపాడాలని అఖిల భారత యువజన సమాఖ్యపక్షాన కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,ఏఐవైఫ్ దేవరకొండ నియోజకవర్గం పట్టణ అధ్యక్షులు ఏషామోని మల్లేష్, ఏఐవైఫ్ చెరుకుపల్లి కార్యదర్శి నాయక్ మధుకర్, నాయక్ సైదులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జాతపిత మాజీ సీఎం కేసీఆర్ ను దూషిస్తే చూస్తూ ఊరుకునేది లేదు జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్

**ప్రశ్నిస్తే భౌతిక దాడులు చేస్తారా...**

**దాడులకు పాల్పడితే సహించం.**

**రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్..**

**ఆయనను దూసిస్తే ఊరుకునేది లేదు.**

**జడ్పీటీసీ అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్**

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ ను దూసిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఆయనను దూషించడాన్ని ప్రశ్నిస్తే దాడికి దిగుతామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం గుట్టలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ నేతలు మాట్లాడిన తీరును వారు తప్పు బట్టారు. కేసీఆర్ అసమాస వ్యక్తి కాదని, దేశనాయకుల మెడలు వంచి, చావు నోట్ల తల పెట్టి తెలంగాణ ను సాధించారని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే యాక్షన్ కు దిగుతామని చేప్పితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రేవంత్ రెడ్డి కి సీఎం పదవి, బీర్ల అయిలయ్యకు ఎమ్మెల్యే పదవి వచ్చిందంటే అది మహానుభావుడు కేసీఆర్ పుణ్యమేనన్న సంగతి మరిచిపోవద్దని అన్నారు. ఆయన లేకపోతే తెలంగాణ లేదు, రేవంత్ కు సీఎం పదవి లేదన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రశాంత యాదగిరిగుట్టలో ఇండ్లను కూల్చి వేస్తూ అరాచకాలకు సృష్టిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేయాలని ప్రజలు ఓట్లేసి గెలిపించారని, 420 గ్యారెంటీ లు నియోజకవర్గరంలో ప్రతి ఇంటికి అందే లా చూడాలని అన్నారు. దాడులపై పెట్టె దృష్టి ని అభివృద్ధి పై సారించాలని అన్నారు. 2 నెలల పాలనలో గ్రామాల్లో కరెంట్ పోవడం, నీటి సమస్యలు ప్రజలు ఎదురుకుంటున్నారని అన్నారు. ఇప్పటి



వరకు రైతులకు రైతు బంధు నిధులు రాకపోవడం దారుణమని అన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ దాడులకు దిగలేదని అన్నారు. మేమే దాడులకు పాల్పడితే మీ పరిస్థితి ఏందో పునరాలోచించాలని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దాడులు, తిట్లు, చెప్పులతో కొట్లాడుడే తప్ప అభివృద్ధి ప్రస్తావన రావడం లేదని తెలిపారు. మీ భాష తీరు మారకపోతే ప్రజలే మిముల్ని ఎక్కడికక్కడ ఆడ్డుకుని తీరుతారని అన్నారు. ఉద్యమాలు మాకు కొత్తేమీ కాదని, 100 రోజులు వేచి చూద్దామని మా బాస్ కేసీఆర్ హామీ ప్రకారం మౌనంగా ఉన్నామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులపై దాడికి పాల్పడితే ప్రతి దాడులు తప్పవని అన్నారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ పాటించకుండా అవమాన పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటం రాజు, బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, మహిళ విభాగం పట్టణ మాజీ అధ్యకురాలు ముఖ్యర్ల అండాలు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, జిల్లా నాయకులు ఆరె యాదగిరి గౌడ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముఖ్యర్ల సతీష్ యాదవ్, పేరబోయిన సత్యనారాయణ, పాండవుల భాస్కర్ గౌడ్, ముక్కర్ల శ్రీశైలం యాదవ్,మాటూరి బాలయ్య గౌడ్,కొన్యాల నర్సింహారెడ్డి,అంకం నర్సింహ,గడ్డం చంద్రం గౌడ్, బండి వాసు గౌడ్,మిట్ట అనిల్ గౌడ్,నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు



## ఈ నెల 16న జరిగే కార్మికుల సమ్మె బి గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7:-( వార్త మిర్రర్)మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ పిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాపితంగా భారత్ బందును జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు కోరారు. ఈదులగూడలో గురువారం సమ్మె, బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా, దేశ సంపదను, వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు అమ్మేస్తున్నారని విమర్శించారు. మూడో దఫా అధికారంలోకి రావడానికి అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట , అక్షింతలు పంపిణీ పేరుతో ప్రజల ను పక్కదారి పట్టించడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని, పదేళ్ల కాలంలో మోడీ దుష్టపాలనను గుర్తించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధిక ధరలు నియంత్రించలేకపోవడం, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ,నిత్యవసర సరుకుల ధరలు పెరగడం, నిరుద్యోగం పెరగడం, ఆకలి చావులు, పేదరికం పెరగడం, కరోనా లాక్డౌన్ కాలంలో పేదలను అదుకోకుండ మోడీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను కంపెనీల యాజమాన్యాల అనుకూలంగా తేవడం, వ్యవసాయ రంగంలో కార్పొరేటర్ శక్తులకు అనుమతి ఇవ్వడానికి మూడు రైతు చట్టాలను రూపొందించడం, ఈ దేశ ప్రజలకు పెద్ద ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ, రైతు మద్దతు ధర చట్టాలలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కనీస వేతనాలు అమలు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థితి దేశంలో నెలకొందని అన్నారు. పదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం దేశాన్ని లూటీ చేసిందని దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు కలిసి పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, నాయకులు జానపాటి శంకర్, దాసరి నర్సింహా, రావుల వీరేశ్, విశాఖ వెంకన్న, నాయుడు, ప్రభాకర్, సురేష్, రాజు, మల్లయ్య పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### మినీ టీచర్లకు మెయిన్ టీచర్ గా ఆర్డర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 07 వార్త మిర్రర్ :అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. నేడు దేవరకొండ సాయి శివ ఫంక్షన్ హాల్ లో మినీ టీచర్ల నుండి మెయిన్ టీచర్లుగా అయిన దేవరకొండ ,చింతపల్లి, మల్లెపల్లి ప్రాజెక్టు వారికి ఆర్డర్ కాపీలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా మినీ టీచర్ల కష్టాలు తీర్చే విధంగా మెయిన్ టీచర్ గా మారుస్తూ మహిళ శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు మొదటి సంతకం చేసి వారి జీవితాలలో వెలుగులు నింపారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో వారి మిగతా సమస్యల పరిష్కారం కోసం కూడా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్యమంతమైన సమాజాన్ని తయారు చేయడంలో అంగన్వాడీల కీలక భూమిక పోషిస్తారని వారి సేవలు సమాజానికి ఎంతో అవసరం అని పేర్కొన్నారు. మినీ టీచర్లకు మెయిన్ టీచర్ గా ఆర్డర్లు ఇచ్చిన సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేసిన సమ్మె ఫలితంగా,మరియు ఆ పోరాటాల లో ప్రత్యక్షంగా పాల్గొన్న బాలు నాయక్ వారి కష్టాలు తీర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మినీ టీచర్లు మెయిన్ టీచర్ గా మార్చడం అభినందనీయమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. మరియు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అంగన్వాడీ టీచర్ల వేతనాలు కూడా పెంచే విధంగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కోర్ర రామ్ సింగ్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యడమా సుమతమ్మా, జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ,శాంతాబాయి, జ్యోతి, అరుంధతి, ఉషారాణి, సుజాత ,బుజ్జి ,నీల,లక్ష్మి, శ్రీదేవి,అ ంబాలి,దేవి పద్మ భారతి, బాజు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్స్ 6,000 లకు పెంచాలి ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేయాలి

### ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 7వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వలిగొండ మండలం నాగారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కమిటీ సభ్యురాలు బర్ల పార్వతి అధ్యక్షతన గ్రామపంచాయతీ భావనంలో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ 6,000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణ సౌకర్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలనుండి వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయడం లేదన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.చట్టంలో ఉన్న సౌకర్యాలు వికలాంగులకు ఎందుకు కనిపించడం లేదనిప్రశ్నించారు.2016 అర్ పి డబ్ల్యూ డి చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖల అధికారులు, వికలాంగుల సంఘాలతో కో ఆర్డినేషన్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్న వాటిని ఎందుకు అమలు చేయడం లేదన్నారు.వెంటనే వికలాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయంలో,షాపింగ్ కంప్లెక్సులో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు బర్ల పార్వతిఅధ్యక్షులు ఆనగంటి రేణుక ఉపాధ్యక్షులు రావుల అనిత ప్రధాన కార్యదర్శి గొల్ల శ్రీను సహాయక కార్యదర్శి యాదయ్య కోశాధికారి తాల సావిత్రి అదేవిధంగా ఎన్ పి ఆర్ డి మహిళ విభాగం గ్రామం కమిటీ ఎందుకు ఇవ్వడం జరిగింది అధ్యక్షురాలు బర్ల పార్వతిఉపాధ్యక్షురాలు రావుల అనిత ప్రధాన కార్యదర్శి తలా సావిత్రి సహాయ కార్యదర్శి కట్ట ఉమా కోశాధికారి ఆమనగంటి రేణుక ఈ కార్యక్రమంలో కర్రె సైదులు కర్రె శ్రీహరి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవముల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కెట్పల్లి వార్త మిర్రర్ : నార్కెట్పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని ఈ నెల 14 నుండి 21 వరకు అత్యంత వైభవంగా జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల పోస్టర్ ను అవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల నిర్మాణ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్న ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు తదితరులు..

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీల పట్టివేత



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల లో ఎల్ ఎం డి సి క్రాస్ రోడ్ వద్ద తెల్లవారుజామున ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న లారీలను తెలంగాణ మినరల్ డెవలపర్ కార్పొరేషన్ పట్టుకుని చిట్యాల పోలీసులకు అప్పగించారు వివరాల్లోకి వెళ్తే మునుగోడు మండలానికి చెందిన నిమ్మల సుమన్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుక తన రెండు లారీలలో నింపుకొని భద్రాచలం నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుకోవడం జరిగింది ఇట్టి లారీలపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు అలాగే ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు

## గురుకుల పాఠశాలలో భవ్య,వైష్ణవి ఆత్మహత్యలకు కారకులైన వారిని ఎన్ కౌంటర్ చేయాలి

### ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ డిమాండ్



దేవరకొండ ఫిబ్రవరి 07 వార్త మిర్రర్ :భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భవ్య వైష్ణవి విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకున్న సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు, ఆత్మహత్యకు కారకులైన వారు ఎంతటి వారైనా సరే విచారణ జరిపించి ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు భద్రత లోపించిందని అన్నారు ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు, ఇప్పటివరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన బాలికల ఆత్మహత్యలపై తెలంగాణ రాష్ట్ర గురుకులాల కార్యదర్శి విచారణ జరిపించి భవిష్యత్ తరాల విద్యార్థినిలకు ధైర్యాన్ని నింపాలని అన్నారు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని అన్నారు లేనియెడల తెలంగాణ రాష్ట్ర గురుకుల కార్యదర్శి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.



## పల్లెకు పోదాం పదండి(గావచలో)బస్తిచలో కార్యక్రమం

చిట్యాల వార్తా మిర్రర్:పల్లెకు పోదాం పదండి(గావచలో)బస్తిచలో కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు చిట్యాల పట్టణం లో పెద్దబాయి గూడెం లో 102 బూతులో ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పాపని వనాజ వాసుదేవ్ , మండల సహాయం ఇంచార్జి జయారపు రామకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ ,మహిళా మోర్చా పట్టణ ఉపాధ్యక్షురాలు గుజ్జరి అరుణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## సహజ సిద్ధ పద్ధతులతో చీడ పీడలను నివారించవచ్చు

నడిగూడెం, ఫిబ్రవరి 07, వార్త మిర్రర్సహజ సిద్ధ పద్ధతులతో వరిలో ఆశించిన చీడ పీడలను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వల్లాపురంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచుపురుగు,ఆకు చుట్టు పురుగు,అగ్గి తెగులు ఆశించి పంటలను నష్టపరుస్తున్నాయని, పురుగుల యొక్క దశలను బట్టి, తెగుళ్ల యొక్క దశలను బట్టి వీటి నివారణకు మనకు అందుబాటులో లభించే వేప ఆకుల కషాయం, తూటి కాడ కాషాయం,వావిలాకు కషాయం,ఆవు మూత్రం ఇంగువ ద్రావణం,పుల్లటి మజ్జిగ లను పిచికారి చేసే సమర్థవంతంగా నివారించవచ్చు అని తెలిపారు. అలాగే భూసారం పెరగాలంటే జీవామృతం,ఘనజీవామృతం ఉపయోగించాలన్నారు. ప్రతి రైతు కూడా ఈ సహజ సిద్ధ పద్ధతులను ఒక అర ఎకరంలో తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు వట్టికూటి వెంకన్న, సారగండ్ల వెంకటయ్య,భద్రయ్య, రమేష్,కోటయ్య,కిట్టయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎస్సీ హాస్టల్లో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యపై మిస్టరీ ఇంకా విడలేదు

### వారిది హత్య.? ఆత్మహత్య.? అనే విషయం తెలియ రాలేదు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి ఎస్సీ హాస్టల్ లో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యపై మిస్టరీ ఇంకా వీడలేదు .విద్యార్థుల శరీరాలపై గాయాలు లేవని పోస్టుమార్టం నివేదికలో వెల్లడి. కాగా, హాస్టల్ వార్డెన్ .ఓ ఆటోడ్రైవర్ .వంటమనిషి తదితరులపై బాధ్యత కుటుంబాలు అనుమానం .వ్యక్తం చేస్తున్నారు ఈ క్రమంలో సంఘటనా స్థలంలో లభించిన అనుమానాలను ఫారెన్సక్ ల్యాబ్ కు పోలీసులు పంపారు, అయినా పలువురు ప్రజా నాయకులు, విద్యార్థినుల మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా చూడాలి అని. డిమాండ్ చేస్తున్నారు బాధిత కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధి ద్వారా పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని రెండు కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని. ప్రజా సంఘాలు. ప్రజా నాయకులు. డిమాండ్ చేస్తున్నారు, హాస్టల్ వార్డెన్ పై సస్పెన్షన్ వేటు పడింది. అయినా ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు. ఉద్యమ బాట వీడడం లేదు. అమ్మాయిల ఆత్మహత్య సంఘటన. ఎక్కడి వరకు వెళ్తుందో వేచి చూడాలి. యాదాద్రి "వార్త మిర్రర్ "జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్



## ఇంటర్ ప్రయోగ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్క్వాడ్ బృందం సభ్యులు

నడిగూడెం, ఫిబ్రవరి 07, వార్త మిర్రర్నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రయోగ పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా పరీక్షల కమిటీ సభ్యుడు లక్ష్మయ్య,ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు ఈశ్వర్ నరేందర్లు తనిఖీ చేశారు.విద్యార్థులు ప్రయోగాలు చేస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ ఎం సోమయ్య ఎగ్జామినర్లు శ్రీనివాసరెడ్డి,వెంకన్న , అధ్యాపకులు కృష్ణ ,మహేష్ ,నగేష్ వీరన్న ,ఉపేందర్ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల మెరుపు దాడి బస్వాపూర్ వాగు నుండి తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న హుస్నాబాద్ సి ఐ ఎర్రల కిరణ్,ఎస్సై తిరుపతి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రాక్టర్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను బస్వాపూర్ గ్రామ చివారులో హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్,కోహెడ ఎస్సై తో కలిసి బుధవారం రోజున కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్వాపూర్ గ్రామ చివారులో పట్టుకున్నారు.ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన లేక నిల్వ చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హుస్నాబాద్ సి ఐ తెలిపారు.




## ఉచిత వైద్య శిభిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి: పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల సూపరిడెంట్ డాక్టర్ రామక్రిష్ణారెడ్డి

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 07:(వార్త మిర్రర్)ఉచిత వైద్య శిభిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పట్రం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల సూపరిడెంట్ డాక్టర్ రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపురంలో పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. 302 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. 54 మందికి ప్రత్యేక వైద్య చికిత్సలు అవసరం ఉండటంతో వారికి గ్రామం నుంచి ప్రత్యేక బస్సులో తీసుకువెళ్లి మెరుగైన చికిత్సలు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు. ప్రజలు కూడా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్రెడ్డి, గోపాల్, ప్రతాప్ రెడ్డి, మోహన్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులు కోడి భవ్య గాదే వైష్ణవిల ఆత్మహత్యలకు నిరసనగా క్రొవ్వత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేసిన ఆత్మకూరు(ఎం)మండల బిజెపి నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో భువనగిరి ఎస్సీ హాస్టల్లో విద్యార్థులు కోడి భవ్య గాదే వైష్ణవి ఆత్మహత్యలకు నిరసనగా క్రొవత్తులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దోషులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గజరాజు కాశీనాథ్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు లోడి వెంకటయ్య, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు బండారి సత్యనారాయణ, బిజెపి మండల నాయకులు బబ్బూరి శివలింగం గౌడ్,యాస వెంకట్ రెడ్డి, పంజాల వివేకానంద్,విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపి నిరసన వ్యక్తం చేశారు.



## బీఎస్పీ కోరుట్ల నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక

మెట్ పల్లి వార్తా మిర్రర్ ఫిబ్రవరి 07:బీఎస్పీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జిలుగా గొర్రె భీమన్న మరియు మారంపల్లి శ్రీధర్ ను నియమితులైన సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది పుప్పాల లింబాద్రి ఘనంగా సన్మానించారు నియోజకవర్గ అధ్యక్షుడిగా గోరుమంతుల ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా గన్నారపు విక్రమ్ రాజ్, ప్రధాన కార్యదర్శిగా రాంపల్లి బాలరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శనిగారపు ప్రశాంత్, కోశాధికారిగా సామల్ల కళ్యాణ్ లను నియమించినట్లు పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జులు భీమన్న, శ్రీధర్లు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని పటిష్టం చేసి మండల గ్రామ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పట్టణ అధ్యక్షుడు బోనగిరి అమర్, నాయకులు అక్కవత్తుల నరేష్, ప్రశాంత్, రమేష్, నవీన్, తాండ్ర గంగాధర్ లు పాల్గొన్నారు

## ప్రతాప్ నగర్,గోన బోయినపల్లి గ్రామాలకు తూము ఏర్పాటుకు సర్వే నిర్వహించిన నీటిపారుదల శాఖ

**ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతుందని రైతుల ముఖాల్లో ఆనందాలు**

**ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు ఎమ్మెల్యే బాలు నాయక్**

**ప్రజల శ్రేయస్సు నియోజకవర్గ అభివృద్ధి**

**లక్ష్యంగా పనిచేస్తున్న ఒకే ఒక నాయకుడు బాలునాయక్**

**ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జరు లక్ష్మీ తిరుపతి నాయక్**



డిండి ఫిబ్రవరి 07 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం లో అత్యంత వెనుకబడిన మండలం ఏదైనా ఉందంటే అది ముమ్మాటికి డిండి మండలమే అని అందరికి తెలిసిన విషయమే. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా నాయకులు ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ ఓట్లను రాబట్టుకోవడానికి అమలు చేయలేని వాగ్దానాలు ఎన్నో ఇస్తారు. కానీ దేవరకొండ నియోజకవర్గం లో వాటికి భిన్నంగా ఆయన ఎంచుకున్న మార్గం ప్రజా మార్గం ప్రజల సుభిక్షత ప్రజల ఆయురారోగ్యాలు ప్రజల సుఖసంతోషాలు తప్ప ఆయనకు వేరే ప్రపంచం లేదంటూ ఆయన చెప్పకనే చెబుతారు. విషయం ఏమిటంటే దేవరకొండ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గత సాధారణ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా డిండి మండలం ప్రతాప్ నగర్,గోనబోయినపల్లి గ్రామాలకు డిండి ప్రాజెక్టు నుండి వచ్చే నీటిని వాడుక కోసం తూము ఏర్పాటు చేయాలని ఆ ఎన్నికల్లో ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్ ఆ ప్రచారంలో బాలు నాయక్ విన్నవించారు. గడచిన కాలంలో ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలోనే మండలంలోని ఎన్నో ఏళ్ల కల గత ప్రభుత్వాల వల్ల సాధ్యం కాని కలను సహకారం చేస్తూ రైతుల కోసమే ఈ ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందన్న నమ్మకంతో ప్రజలలో ఒక నూతన శకానికి నాంది పలికే విధంగా ప్రతాప్ నగర్ గోనబోయినపల్లి గ్రామాలలో బుధవారం నాడు నేటిపారుదల శాఖ ఈఈ,జేఈ లకు ఎమ్మెల్యే బాలునాయక్ ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామాలలో తూము ఏర్పాటుకు ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ గ్రామ నాయకుల ఆధ్వర్యంలో కలిసి సర్వే చేపట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు చేపట్టిన సర్వేతో గ్రామాలలో రైతులకు ఒక భరోసానిచ్చే ఎమ్మెల్యే బాలునాయక్ అని ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్ అన్నారు. ఈరోజు జరిగిన తూము



ఏర్పాటు చేసే సర్వే తొందరలోనే గ్రామాలలో ఆ కాలువల ద్వారా వచ్చే నేటితో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి యొక్క వ్యవసాయ పనులకు నీరు అందుతుందని, రైతుల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం నిఘంటువు అని ఆమె తెలిపారు. త్వరలోనే ప్రతాప్ నగర్,గోనబోయినపల్లి గ్రామాలు పచ్చని పొలాలతో నేటి జలకలతో ఒక కొత్త రూపం దిద్దుకోబోతుందని ఆమె తెలిపారు. గత పాలకులు ఎన్నికల ప్రచారంలో గాని, ప్రజలను మభ్యపెట్టి వారిని ఎన్నో ప్రలోభాలకు గురి చేస్తూ వారి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిత్యం వారి కార్యకలాపాలకి సమయం వెచ్చించే తప్ప మారుమూలన గ్రామాలకు వారు చేసింది ఏమీ లేదంటూ ఆమె మండిపడ్డారు. రైతుల పట్ల గత ప్రభుత్వం ఎప్పుడు వ్యతిరేకంగానే ఉంది తప్ప వారి సాధకబాధకాలను వారి అవసరాలను తీర్చలేని అసమర్ధత ప్రభుత్వం అని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వారి కళలను సహకారం చేసే దిశగా గ్రామాలే దేశానికి ఆయువుపట్టు అనే నానుడితో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ పదవి బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే రైతుల సమస్యలను తీర్చే విధంగా ఆయన పని చేస్తున్నారని ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలు వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడం ఆయన ఎప్పుడు ముందుంటారని ఆమె తెలిపారు. రాబోవు రోజులలో నియోజకవర్గాన్ని మారుమూల గ్రామాలు తండాలను మరింత అభివృద్ధి పరచడంలో ఆయన అహర్నిశలు కష్టపడుతూనే ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఏఈ ఫయాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్,లస్కర్, డిండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దేల శ్రీనివాస్, యువజన రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి, గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లయ్య, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, కొప్పు బాలు, పులిజాల శ్రీను,రంగయ్య,మధుసూదన్ రెడ్డి,గణేష్, రవి,( శ్రీశైలం, అరవిందు, మల్లేష్,దామోధర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష విలువగల చెక్కును అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్

మెట్ పల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి 07:

అనారోగ్యంతో బాధపడుతున్న ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన గనవేణి గోపి కి మంజూరైన 1లక్ష,విలువగల ఎల్ ఓ సి చెక్కును కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కి గోపి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా కొమిరెడ్డి కరంచంద్ జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో బ్రెడ్లూ పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 07:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరమ్ చంద్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. రయిసద్దిన్ ఆధ్వర్యంలో రెగుంట గ్రామంలో గల నివేదిత వృద్ద ఆశ్రమంలో బ్రెడ్ మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేగుంట ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కరమ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేగుంట ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిమ్మల జలంధర్ రెడ్డి, పండుగుల సంజీవ్, సామ మోహన్ రెడ్డి, నేరెళ్ళ రాజీ రెడ్డి, ముడంపల్లి శేఖర్, బొమ్మెన మహేశ్, అడ్వకేట్ సురభి అశోక్, ఎండి. ఖలిద్, ఆసిఫ్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 రామకృష్ణ జూనియర్ కళాశాలలో కోరుట్ల టౌన్ ఎస్ఐ ఇంద్ర కిరణ్ రెడ్డి, మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల మరియు ట్రాఫిక్ రూల్స్ గంజాయి పై అవగాహన సదస్సును కల్పించడం జరిగింది సైబర్ మోసగాళ్లు పంపే లింకులలో గాని ఓటిపిల పట్ల గాని జాగ్రత్తగా ఉండాలని బ్యాంకు వారు ఎప్పుడు కూడా మీ వ్యక్తిగత విషయాలను తీసుకోరు కావున ఇలాంటి కాల్స్ వచ్చినప్పుడు మేమే బ్యాంకుకు వస్తామని వాళ్లకు సమాధానం చెప్పాలని అవగాహన కల్పించడం జరిగింది ఇలాంటి సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్‌గాడి పెళ్లి హరిప్రియ అంజయ్య గౌడ్ కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు సీనియర్ అధ్యాపకులు సదానందం లావణ్య సంతోష్ పోలీస్ సిబ్బంది రాజేశ్వర్ సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ సాగర్ పాల్గొనడం జరిగింది.



## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి 07:

సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ %డ%రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ సమస్యల పై పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిశారు. సమస్యలకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ, బ్లాక్, మరియు మండల, అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గడ్డం సాయి రెడ్డి పాల్గొన్నారు

## ఎబి.సి. సంక్షేమ సంఘం మెట్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి నాగరాజు



మెట్ పల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి 07: జాతీయ బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ఆదేశాల మేరకు బి.సి. సంక్షేమ సంఘం మెట్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి నాగరాజు ని నియమిస్తూ జిల్లా వర్కింగ్ ప్రెసిండెంట్ నల్లా వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం ఈ రోజు నుండి అమలులోకి వస్తుంది.ఈ నియామకంలో బొమ్మల శంకర్, నేమూరి లక్ష్మయ్య, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, జందం ప్రతాప్, బాలే అజయ్, వంజరి భూమేశ్వర్, బాస నర్సింగరావు తదితరులు పాల్గోన్నారు.



## జగిత్యాల జిల్లా మెపా కమిటీ జిల్లా అధ్యక్షుడు గా పిట్టల వంశి

మెట్ పల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి 07:

జగిత్యాల జిల్లా మేపా జిల్లా అధ్యక్షుడు గా పిట్టల. వంశి నియామకం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులిదేవేందర్ ముదిరాజ్ తెలిపారు.ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షులుగా. - ఇబ్రహింపట్నం కు చెందిన పిట్టల వంశీ ముదిరాజ్ ను, ప్రధాన కార్యదర్శిగా - మల్యాల మండలానికి చెందిన బొజ్జ నర్సయ్య ముదిరాజ్ ను,ఉపాధ్యక్షులు - గా ఇబ్రహీం పట్టణం కి చెందిన నేమూరి నరేష్ ముదిరాజ్ ను, సంయుక్త కార్యదర్శులు గా అనంతారం కి చెందిన బత్తిని కిషన్ ముదిరాజ్ మరియు చోప్పరి శ్రీనివాస్ ముదిరాజ్ లను నియమించినట్లు మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు%డ% కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్థులు సరైన రిజర్వేషన్లకు నోచుకోవడం లేదని, వెంటనే ప్రస్తుతం ఉన్న బీసీ-డీ గ్రూపు నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని మెపా ఉద్యమిస్తున్నదని అన్నారు.తమను వెంటనే బీసీ-ఏలోకి మార్చాలని,లేదంటే ప్రత్యేక రిజర్వేషన్ గ్రూపును ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే నెలలో జరిగే కులగణనలో ముదిరాజ్ జనాభాను క్షుణ్ణంగా లెక్కించాలని, అందుకు కావాల్సిన కార్యాచరణ ప్రారంభించేలా కృషిచేయాలని కోరారు. రూ.1000 కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు.తమకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు అప్పగించిన మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందరు, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రెండు రోజులు బందుకానున్న మిషన్ భగీరథ నుంచి వచ్చే గోదావరి మంచినీరు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 07 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రెండు రోజులు బందుకానున్న మిషన్ భగీరథ ద్వారా వచ్చే గోదావరి మంచినీరు. పైపులైన్లు మరమ్మతులు చెయాడానికి గాను గురువారం, శుక్రవారం రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించినందున రెండు రోజులు అంతరాయం ఏర్పడుతుంది అని డిఈఈ కరుణాకర్ తెలియడం జరిగింది.అందువలన పోచంపల్లి, బీబీనగర్,భువనగిరి,ఆత్మకూరు (ఎం),వలి గొండ, రామన్నపేట మండలాలకు మంచినీటిని సరఫరా చేయలేక పోతున్నామని అన్నారు.

## గుర్తింపు పత్రం లేకుండా అధికారిక కార్యక్రమాలకు కొనసాగించడం సరికాదు



మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి

ఇటీవల నిర్వహించిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో లేబర్ కమిషనర్ నుండి అధికారిక గుర్తింపు పత్రం రాకుండా యాజమాన్యం ఏఐటీయూసీ, ఐఎన్టియుసి లను అధికారిక కార్యక్రమాలకు పిలుచు కోవడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,గుర్తింపు పత్రం వచ్చేవరకు అన్ని యూనియన్లను సమానంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంతేకాక గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కారుణ్య నియామకాల్లో జరిగిన అవినీతిని తొలగించే విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకోవాలన్నారు. అదేవిధంగా గతంలో జాతీయ సంఘాలు చేసిన ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల కన్నా తక్కువ ఉన్న వారందరినీ ఇన్ వాలిడేషన్ చేసి, వారి డిపెండెంట్ లకు ఉద్యోగ అవకాశం కల్పించే విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి, అవినీతి రహిత కారుణ్య నియామకాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుంటాం

మందమర్రి ఫిబ్రవరి,,7: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి సంస్థ ఉత్పత్తితోపాటు ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు చేపడుతుందని, అందులో భాగంగా రక్తదార శిబిరాలు ఏర్పాటు చేస్తూ తలసేమియా వ్యాధిగాస్తులను ఆదుకుంటుందని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రం (ఎంవిటీసీ)లో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు చెందిన కార్మికులు, అప్రెంటిస్ కార్మికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, ఎంవిటీసీ మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్ కుమార్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తల సేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, ఎం వి టి సి ఓవర్ మెన్ రఘువరన్ లు పాల్గొన్నారు.



## వేడుకగా కార్మెల్ వజ్రోత్సవం అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని కార్మెల్ విద్యాసంస్థలు 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం వేడుకగా వజ్రోత్సావ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలను యాజమాన్యం అత్యంత సుందరంగా, విద్యుత్ దీప కాంతులతో నయానందకరంగా అలంకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రత్యేక ప్రదర్శనలు, కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు,జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పాఠశాల అభివృద్ధి కారకులు ఫాదర్ థామస్ నిలియన్, పలువురు బిషప్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, 60 సంవత్సరాలుగా కార్మెల్ విద్య సంస్థలు దినదినాభివృద్ధి చెందుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా, క్రమశిక్షణతో విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫీజుల కన్నా విద్యా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.కార్మెల్ అధ్యాపక బృందం అంకిత భావంతో పనిచేస్తూ, అద్భుత ఫలితాలు సాధిస్తున్నాయని వివరించారు. ఇన్ని సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ జెవిఆర్ రెక్స్ సభా అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు సరికావు

### బాల్క సుమన్ ను వెంటనే అరెస్టు చేయాలి

### జిల్లా నుండి సుమన్ ని తరిమి కొడతాం

### మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నాయకుడు నల్లాల ఓదెలు

మందమర్రి ఫిబ్రవరి,7: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు సరికావని,వెంటనే సుమన్ ని అరెస్టు చేయాలని మాజీ ప్రభుత్వ విప్,మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు నల్లాల ఓదెలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మొదటిసారిగా బాల్క సుమన్ పెద్దపల్లి ఎంపీగా పోటీ చేసినప్పుడు పేదవాణి అని చెప్పుకొని,ప్రజల ఓట్లతో గెలిచిన బాల్క సుమన్ కు అనంతరం వేల కోట్లు సంపాదించుకున్నాడని,ఓటేసిన ప్రజల్ని వంచించాడని మండిపడ్డారు. ఈ ప్రాంతంలోని ఇసుక, బొగ్గు వంటి సహజ వనరులను అక్రమంగా తరలించుకుపోయి, వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నాడని ఆరోపించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, సుమన్ అహంకారానికి అది నిదర్శనం అని తెలిపారు.చెన్నూరు ఎమ్మెల్యే గా ఐదేళ్లు, పెద్దపెల్లి ఎంపీ గా ఐదేళ్లు,మొత్తం 10 ఏళ్లలో సుమన్ ఎన్నో ఆస్తులు సంపాదించుకున్నాడన్నారు. 102 హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చకపోవడంతోనే ప్రజా అగ్రహానికి గురై, ప్రజలచే తిరస్కరించబడి, అధికారాన్ని కోల్పోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ఇప్పటికే నాలుగు గ్యారంటీలు నెరవేర్చడం జరిగిందని, త్వరలో మరో రెండు గ్యారంటీలు నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన వారం అవుతామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానని, చెప్పు చూపించడం ప్రజాస్వామ్యంలో తగదని, రాబోయే రోజుల్లో చెన్నూరు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు చెప్పుతో సుమన్ ను కొట్టే రోజులు వస్తాయని, సుమన్ ను ఈ ప్రాంతంలో అడుగుపెట్టకుండా చెప్పులతో తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బాల్క సుమన్ కు ప్రజలు విలువ ఇవ్వడం లేదని, అధికారులు భయపడడం లేదని, ఆ ఒత్తిడిలోనే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని తెలిపారు. సుమన్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్, ఎండి పాషా, పైడిమల్ల నర్సింగ్, నేరువట్ల శ్రీనివాస్,రాయబారపు కిరణ్,చిర్రకుంట మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య, ఎండి జావీద్ ఖాన్,శనిగరాపు సాగర్,లక్ష్మణ్,సరిత, రజిని,రాధా, సమత, స్రవంతి, లు పాల్గొన్నారు.




## ఇఫ్కో సంస్థ వారి ఫీల్డ్ డే కార్యక్రమం

కోరుట్ల:వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 7కోరుట్ల పట్టణంలోని యేకిన్ పూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇఫ్కో సంస్థ వారు నానో యూరియా అలాగే డి.ఎ.పి వాడకల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ఇఫ్కో సంస్థ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ... ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ (ఇఫ్కో) అనేది ఎరువులను తయారు చేసి మార్కెట్ చేసే భారతీయ సహకార సంస్థ. 1967లో స్థాపించబడింది అలాగే న్యూ ఢిల్లీలో ప్రధాన కార్యాలయం ఉంది, ఇది ప్రపంచంలోని అతిపెద్ద సహకార సంస్థలలో ఒకటి, దాదాపు 35 వేల సభ్యుల సహకార సంఘాలు 50 మిలియన్లకు పైగా భారతీయ రైతులకు చేరువయ్యాయి. భారతదేశం అంతటా ఇఫ్కో ఐదు ప్లాంట్లు మరియు 20 కి పైగా రాష్ట్ర కార్యాలయాలను కలిగి ఉన్నాయని తెలిపారు.ఆనంతరం రైతులతో యూరియా వాడకం పై అవగాహన కల్పిస్తూ వారు మాట్లాడుతూ... రైతులు అధికంగా మోతాదుకు మించి యూరియా గుళికలు వాడడం ద్వారా గుళికలు నేరుగా పంట పొలానికి చేరడం లేదని, గుళికలు వేసిన తరువాత ఆ గుళికలు గాలిలో అలాగే నీటిలో కలిసి 40 శాతం వరకు ఆవిరైతున్నయని, అలాగే వాటి ద్వారా పంటకి ఎక్కువగా పురుగు రావడం జరుగుతుందని తెలిపారు.అలాగే యూరియా ఎక్కువ వాడకం వలన పంట దిగుబడి తగ్గి భూమిలోని పోషకాలు వంటివి నసించి పోతున్నయన్నారు.నానో యూరియా (లిక్విడ్) వరి పంట వేసిన 30 రోజుల నుండీ పిచికారి చేయొచ్చని ఇలా చేదం వలన వరి పంట ఆకుల పై పడటం వలన రైతులకు ఎటువంటి నష్టం జరగదని, దీనిని పురుగు మందులో కూడ కలిపి పిచికారి చేసుకోవచ్చని, ఇలా నానో యూరియా వాడటం ద్వారా వరి దిగుబడి పెరుగుతుందన్నారు. అలాగే డి.ఎ.పి ని కూడ పిచికారి చేసుకోవచ్చని, ఇఫ్కో కంపెనీలో పురుగు మందు అలాగే అగ్గితెగులు, ఉల్లికోడు, దోమ కాటు వంటి వాటికి కూడ మందులు అందుబాటులో ఉన్నాయని రైతులకు వివరించి చెప్పారు.ఆనంతరం పాక్స్ ఛైర్మెన్ మాట్లాడుతూ...ఇఫ్కో మేనేజర్ చెప్పిన విధంగా నానో యూరియా వాడకం వలన వరి పంటలో మంచి దిగుబడిని పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమములో ఇఫ్కో మేనేజర్ శ్రీధర్, ప్రాథమిక సహకార సంఘం సీఈఓ.బాబా, ప్యాక్స్ ఛైర్మెన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, డైరెక్టర్ లు పి.నర్సారెడ్డి, వి.సాగర్ అలాగే రైతులు పాల్గొన్నారు.




## ఉత్తమ నటుడి అవార్డు కైవసం చేసుకున్న చిరు తేజ్

మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణానికి చెందిన ఇప్ప చిరుతేజ్ సినిమా నటుడిగా, సినీ రంగంలో రాణిస్తూ, తన కళ ప్రతిభను ప్రదర్శిస్తుండగా, అతని లోని కళాకారుని గుర్తించి,చిరు తేజ్ ను ఉత్తమ నటుడి అవార్డుతో సత్కరించారు.బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవా కళా బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురస్కారాలు–2024లో చిరుతేజ్ కు నిర్వాహకులు ఉత్తమ నటుడి అవార్డును అందించి, ఘనంగా సన్మానించారు.చిరు తేజ్ కు అవార్డును ప్రముఖ సినీ డాన్స్ కొరియోగ్రాఫర్ ఆట మల్లేష్, జబర్దస్త్ ఫేమ్ వెంకీ మంకీ, తెలంగాణ ధూంధాం కళాకారుడు అంతడపుల నాగరాజ్,సీనియర్ డాన్స్ మాస్టర్ ఉప్పులేటి నరేష్ లు అందజేయగా, ఈ కార్యక్రమానికి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చిరుతేజ్ మాట్లాడుతూ, ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. తనలోని ప్రతిభను గుర్తించి తనను సత్కరించిన బిట్ బిట్ డాన్స్ అకాడమీకి, కొరియోగ్రాఫర్ పులిపాక దేవేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చిన్నతనం నుండి తనకు కళలంటే చాలా మక్కువని, కళలతో ప్రజలను సంతోష పరచడం తోపాటు వారి అభిమానాన్ని, ప్రేమ ను పొందవచ్చునన్నారు. కళలను నమ్ముకుని ఎంతోమంది కళాకారులు తమ కుటుంబాలను వదిలి బతుకుతున్నారని, ప్రతి ఒక్క కళాకారునికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తుమ్మల విజయ్, వీర్ల ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు అనుకూలంగా ప్రత్యేక అధికారులు



మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి ఇటీవల గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించగా, వారు గ్రామపంచాయతీలలో నిర్వహించే సమావేశాలకు గతంలో మాదిరి కేవలం బిఆర్ఎస్ నాయకులను మాత్రమే ఆహ్వానిస్తూ, ఒంట్టెదు పోకడలు పోతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్ ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక సమావేశాలకు ఏ పార్టీకి ప్రాధాన్యం లేకుండా గ్రామంలోని గ్రామస్తులను, పెద్ద మనుషులను ఆహ్వానించాల్సి ఉండగా కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆహ్వానించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా పంచాయతీలలో ప్రత్యేక సమావేశాలు ఏ పార్టీకి సంబంధం లేకుండా నిర్వహించి, గ్రామంలోని సమస్యలను చర్చించి, అభివృద్ధి తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల ఈవిషయంలో కలగజేసుకుని ప్రత్యేక అధికారులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

## మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రి నలుగురి వైద్యుల డెప్యూటషన్లు రద్దు



మెట్ పల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి 07: మెటపల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో గత 5,6 సంత్సరాల నుండి డెప్యూటషన్ పై విధులు నిర్వాహిస్తున్న డాక్టర్ సాజిద్ అహ్మద్, డాక్టర్ పట్నాల.అమరేశ్వర్, సుశీల్ కుమార్,తో పాటు మరో వైద్యుల డెప్యూటషన్లను రద్దు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ సెక్రటరీ క్రిస్టిన ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో ఆర్డర్లు పొంది మాజీ ఎం.ఎల్.ఏ. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కాన్సెంట్ లెటర్ ద్వారా డాక్టర్ సాజిద్ అహ్మద్,డాక్టర్ పి.అమరేశ్వర్ గత 6 సమత్సరాల నుండి డెప్యూటషన్ పై మెటపల్లి సి.హెచ్.సి లో విధులు నిర్వహిస్తున్నారు అలాగే డాక్టర్ సుశీల్ కుమార్ ధర్మపురి నుండి,మరో వైద్యుడు పెద్దపల్లి నుండి డెప్యూటషన్ పై విధులు నిర్వహిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రాష్ట్ర వ్యాప్తంగా డెప్యూటషన్లను రద్దు చేస్తున్నట్లు జి.ఓ.జారీ చేస్తూ వీరందరూ యద స్థానాలకు ఈ నెల 8న విధులకు హాజరుకావలని ఆదేశించారు.

## గ్రామసభలు నిర్వహించిన ప్రత్యేక అధికారులు

మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి గ్రామపంచాయతీలలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా అధికారులు ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లోని వాడలు తిరిగి,పారిశుద్ధ్య, మంచినీటి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇదేవిధంగా షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు రోజు వారి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీఓ పి శశికళ, ఎంపీపీ బి బీరయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిల్ పెట్ ప్రత్యేక అధికారి పి మనోజ్ కుమార్, అందుగులపేట ప్రత్యేక అధికారి పీ శశికళ, బొక్కలగుట్ట ప్రత్యేక అధికారి ఏ సుమన్ కుమార్, చిర్రకుంట ప్రత్యేక అధికారి ఏ రాజశేఖర్, మామిడి గట్టు ప్రత్యేక అధికారి ఎంఏ వసీం, పొన్నారం ప్రత్యేక అధికారి ఏ సునీత,పులిమడుగు ప్రత్యేక అధికారి కే చంద్రశేఖర్, సారంగపెల్లి ప్రత్యేక అధికారి సిహెచ్ రమ్య, శంకర్ పల్లి ప్రత్యేక అధికారి డి రాజేశం, వెంకటాపూర్ ప్రత్యేక అధికారి బి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్మా జగిత్యాల జిల్లా కార్యావర్గానికి ఘన సన్మానం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 7.

స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్లో నూతనంగా ఎన్నికైన ట్రస్మా జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని కోరుట్ల పట్టణ ట్రస్మా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు బండి మహాదేవ్, బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, ఎం. ఏ. భారీ,ఆకుల రాజేష్ నగునూరి గంగాధర్, కుందారపు మహేందర్ మరియు రమేష్ లు మాట్లాడుతూ మా మీద నమ్మకం తో జిల్లా సంఘ భాధ్యతలను అప్పజెప్పినందుకు మా భాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ఏ పాఠశాలకు సమస్య ఏర్పడిన ఆ సమస్య తీర్చడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల పట్టణ ట్రస్మా నాయకులు తుమ్మనా పల్లి సత్యనారాయణ, చౌకి రమేష్, కూడేల్ రాజేంద్ర ప్రసాద్, సిద్దార్థ, బాలాజీ దామోదర్, దీపక్, నాగభూషణం, శ్రీధర్, సతీష్, జాప నరేష్,రాజమల్లయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## జాతర విద్యుత్ ఏర్పాట్ల పరిశీలన

మందమర్రి ఫిబ్రవరి 7: వార్త మిర్రర్ ప్రతినిధి ఏరియాలోని ఆర్కే 1ఏ గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించు సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన విద్యుత్ ఏర్పాట్లను బుధవారం ఏరియా వర్క్ షాప్ డివైజిఎం నాయక్,ఎలక్ట్రికల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతరకు వచ్చే కార్మికులు, ప్రజలు, భక్తుల సౌకర్యార్థం సింగరేణి యాజమాన్యం అన్ని వసతులను సమకూరుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ, వర్క్ షాప్ ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు,టెక్నీషియన్లు,టెండర్ల మజ్దూర్ లు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్రెస్ స్టాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్




చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 7చింతపల్లి మండలం నసర్లపల్లి ప్రధాన రహదారిపై ఎక్ ప్రెస్ స్టాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలు నాయక్ కు పూల బొకే ఇచ్చి శాలువాలతో సన్మానించడం జరిగింది. దేవరకొండ డిపో మేనేజర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో ఎక్ ప్రెస్ స్టాప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీపీ కొండూరు భవాని పవన్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కాసారపు శ్రీను, కో ఆప్షన్ మెంబర్ జాహాంగీర్, వడ్లకొండ రాములు, బిక్కని రాణెమ్మ, శెట్టిపల్లి రాములు, దాసరి మల్లయ్య, వెంకటయ్య, వడ్లకొండ నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు



# ఆదిపర్వంలో మంచులక్ష్మి నట విశ్వరూపం

సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపథ్యం 1974 నుంచి 1992 మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ సినిమాలో నాగలాపురం నాగమ్మగా మంచులక్ష్మి నటవిశ్వరూపం చూడవచ్చని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మి పాత్ర చాలా గొప్పగా ఉంటుందని అతను చెప్పారు. ఆమెతో పాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నొరోన్హా, శ్రీజిత ఘోష్, ఇంకా చాలా మంచి నటీనటులు తమ తమ పాత్రల్లో విజృంభించారని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న గ్రాఫిక్స్ వర్క్ చివరిదశకు చేరుకుందని అతను చెప్పారు.నాగమ్మగా చేస్తున్న మంచులక్ష్మి ఎంతో రిస్క్ చేసి రెండు అద్భుతమైన పోరాట సన్నివేశాలు చేశారని, ఆ రెండు ÷ట్స్ చిత్రానికి హైలెట్ అని, క్షేత్ర పాలకుడిగా ప్రత్యేక పాత్ర చేస్తున్న శివకంఠంనేని కూడా అద్భుతంగా చేశారు అని శ్రీనివాస రావు తెలిపారు.

# వివాదాలకు కేరాఫ్ పూనమ్ పాండే

చనిపోయానంటూ చెప్పి వార్తల్లో ఉండడం ఒక్క పూనమ్ పాండేకు మాత్రమే చెల్లింది. వివాదాస్పద నటి పూనమ్ పాండే చనిపోలేదని, బతికే వున్నానని ఒక ప్రకటనలో చెప్పింది. సర్వైకల్ క్యాన్సర్ తో పూనమ్ పాండే చనిపోయిందని ఒక పోస్ట్ పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఆమె అంత పెద్ద పేరున్న నటి కాకపోయినా, వివాదాలతో ఎక్కువగా వార్తలో వున్న నటి. ఆమె క్యాన్సర్ తో చనిపోయింది అనే వార్త విని కొంతమంది సెలెబ్రిటీలు సంతాపం తెలియచేసారు. ఈరోజు ఆమె మళ్ళీ నేను బతికున్నాను అంటూ ఇంకో పోస్ట్ పెట్టి, ఇదంతా సర్వైకల్ క్యాన్సర్ మీద ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి అని చెప్పింది.

ఆమె చేసిన పనికి నెటిజన్స్ నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇదంతా ఒక చీప్ పబ్లిసిటీ అని నెటిజన్స్ ఆమెని ట్రోల్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద అవగాహన పెంచడం మంచిదే కానీ, ఇలా చీప్ పబ్లిసిటీ తో మాత్రం కాదు అని అంటున్నారు. పూనమ్ పాండే జీవితంలో ఇది కూడా ఇంకో వివాదంగా మిగిలి పోనుంది. ఆమెకి ఇప్పుడు సినిమా ఛాన్సులు లేవు, పేరు కూడా రావటం లేదు, అందుకని మళ్ళీ వైరల్ కావటానికి ఇదొక్కటే మార్గం అని ఈ సర్వైకల్ క్యాన్సర్ ని ఎంచుకొని చనిపోయినట్టుగా నాటకం ఆడింది అని అంటున్నారు. 2011లో భారతదేశం ప్రపంచ క్రికెట్ కప్ ని గెలిస్తే తాను నగ్నంగా స్టేడియంలో తిరుగుతానని ప్రకటించింది. అప్పుడు ఆమె వార్తల్లో వుంది వివాదంగా మారింది. ఆ మరుసటి సంవత్సరం ఐపీల్ జట్టు కొలకత్తా నైట్ రైడర్స్ జట్టు ఐపీల్ ట్రోఫీని గెలుచుకుంటే, అప్పుడు పూనమ్ పాండే సామజిక మాధ్యమంలో నగ్నంగా వున్న ఫోటో పెట్టి మళ్ళీ వివాదంలోకి ఎక్కింది. తన వైవాహిక జీవితం గురించి కూడా వివాదం రేపింది. తాను డేటింగ్ చేసిన అబ్బాయినే పెళ్లిచేసుకుంది, పెళ్ళైన కొన్నిరోజులకే అతనిమీద గృహ హింస నేరం పెట్టింది, మళ్ళీ అతనితో కలిసిపోయింది. తన పేరు మీద ఒక యాప్ ని విడుదల చేసింది, మళ్ళీ ఆ యాప్ ని డిలీట్ చేసింది. ఇలా ఎప్పుడూ వివాదంలో వుండే పూనమ్ పాండే ఈసారి ఈ సర్వైకల్ క్యాన్సర్ పేరుమీద చనిపోయినట్టుగా నిన్న లేదు బతికే వున్నాను అని ఈరోజు అంటూ ఇంకో వివాదం సృష్టించింది. ఇప్పటివరకు ఈమె జీవితం అంతా ఇలా వివాదాలతో సాగుతూ ఉండటం ఆశ్చర్యకరమైన అంశం.





# డీప్ ఫేక్ టెక్నాలజీ ఆందోళన కలిగించే విషయం

## నటి కృతి సనన్ వెల్లడి

ఏఐ టెక్నాలజీ, డీప్ ఫేక్ వీడియోల గురించి హీరోయిన్ కృతీసనన్ స్పందించారు. తాజాగా ఆమె నటించిన 'తేరీ బాతో మై ఐసా ఉల్జా జియా' చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డీప్‌ఫేక్ గురించి మాట్లాడారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. కొన్ని నెలల నుంచి సినీ సెలబ్రిటీలకు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు సంచలనం సృష్టిస్తున్నాయి. అలాగే ఏఐ టెక్నాలజీ సాయంతో క్రియేట్ చేసిన యాంకర్‌ను కూడా చూశాం. డీప్‌ఫేక్‌ల విషయంలో టెక్నాలజీని నిందించడం తప్పు. దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఏఐని సృష్టించింది కూడా మనుషులే అనే విషయం గుర్తుంచుకోవాలి. టెక్నాలజీ అభివృద్ధి చూస్తుంటే.. భవిష్యత్తులో ఏఐ మన భాగస్వామి అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు' అని కృతి సనన్ అన్నారు. అమిత్ జోషి, ఆరాధన సాహ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి కృతిసనన చెబుతూ 'తొలిసారి ఈ కథ విన్నప్పుడు ఇది కూడా ఒక అందమైన ప్రేమకథా చిత్రం. ఎలా ఉంటుందో. ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా లేదా? అనే ఆలోచనే ఉండేది. హీరో హీరోయిన్ల మధ్య కెమిసీ?ట్ర కూడా బాగుందనే అనుకున్నా. కానీ ఎప్పుడైతే నా పాత్ర ఒక రోబో అని తెలిసిందో అప్పుడు ఆశ్చర్యపోయాను. సిఫ్రా అనే రోబో పాత్రలో నేను చేసిన అల్లరి ఒక రేంజ్‌లో ఉంటుంది' అని అన్నారు. ఇదే విషయంపై మరోనటి భూమి ఫెడ్నేకర్ కూడా మాట్లాడుతూ 'ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. మన ఫొటోలు అలా చూసుకున్నప్పుడు ఎంత బాధగా ఉంటుందో నేను ఊహించుకోలేను. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉండాలంటే ప్రత్యేక చట్టాలు అమలు కావాలి' అని అన్నారు.

# శింబు,వరలక్ష్మి పెళ్లిపై ర్యూమర్స్

కోలీవుడ్‌లో మోస్ట్ బ్యాచిలర్ హీరో, హీరోయిన్ల జాబితాలో శింబు, వరలక్ష్మి శరత్‌కుమార్ ఉన్నారు. అయితే, వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ మూడు నాలుగు రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. గతంలోనూ వీరిద్దరిపై ఇలాంటి వార్తలే వచ్చాయి. దీనికి బలమైన కారణం లేకపోలేదు. వీరిద్దరూ హీరోహీరోయిన్లుగా కలిసి నటించడం, సినీ నేపథ్యం కలిగిన కుటుంబాలకు చెందిన వారు కావడం, పైగా వీరి తల్లిదండ్రులు మంచి స్నేహితులవడంతో ఈ వార్తలు నిజమై ఉంటాయని భావించారు. పైగా, శింబు పుట్టిన రోజైన ఫిబ్రవరి 3న శుభవార్తను వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో వరలక్ష్మితో పెళ్లి గురించిన ప్రకటనే అయ్యుంటుందని అంతా భావించారు. ఈ నేపథ్యంలో శింబు, వరలక్ష్మి ఈ వదంతులపై వేర్వేరుగా స్పందించారు. 'నేను, వరలక్ష్మి మంచి స్నేహితులం. నేను ఆమెను వివాహం చేసుకోవడం లేదు' అంటూ శింబు స్పష్టం చేస్తే.. 'శింబుకు నాకు పెళ్లి జరగడం లేదు. అతను నా స్నేహితుడు' అని వరలక్ష్మి శరత్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. దీంతో శింబు, వరలక్ష్మీ శరత్ కుమార్‌ల పెళ్లి అనే వదంతులకు ఫుల్‌స్టాఫ్ వారిద్దరే పెట్టేశారు. ఇక వీరిద్దరూ నటులుగా బిజీబిజీగా ఉన్నారు. రీసెంట్‌గా వచ్చిన 'హను-మాన్' (ఊజీనిబీ-ఓజీని) సినిమాతో వరలక్ష్మీ బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంటే.. కాస్త గ్యాప్ తర్వాత శింబు హీరోగా వరస సినిమాలు చేస్తున్నారు. శింబు హీరోగా యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నిర్మించనున్న చిత్ర ఫస్ట్ లుక్‌ని తాజాగా విడుదల చేశారు. ఇక పెళ్లి అనే విషయంలోకి వస్తే.. వీరిద్దరి విషయంలోనూ పెళ్లి వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి.





# తప్పును నిలదీసే ధీశాలిగా..

తాను హిల్ స్టేషన్ (కూర్గ్) నుంచి వచ్చాను. జీవితంలో ప్రకృతి ఒక భాగం. నిజ జీవితంలో మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులను ఆరాధిస్తాం. 'ఊరు పేరు భైరవ కోన' సినిమాలో తాను నటించిన పాత్ర నేను రిలేట్ చేసుకునేలా ఉందనే ఒకే చెప్పా' అని చెప్పుకొచ్చింది వర్ష బొల్లమ్మ. తాను హిల్ స్టేషన్ (కూర్గ్) నుంచి వచ్చాను. జీవితంలో ప్రకృతి ఒక భాగం. నిజ జీవితంలో మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులను ఆరాధిస్తాం. 'ఊరు పేరు భైరవ కోన' సినిమాలో తాను నటించిన పాత్ర నేను రిలేట్ చేసుకునేలా ఉందనే ఒకే చెప్పా' అని చెప్పుకొచ్చింది వర్ష బొల్లమ్మ. హీరో సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ 'ఊరు పేరు భైరవకోన'. వీఐ ఆనంద్ దర్శకత్వం వహించారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలు. రాజేశ్ దండా నిర్మాత. ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్నదీ సినిమా. ఈ సందర్భంగా హీరోయిన్ వర్ష బొల్లమ్మ చిత్ర విశేషాలను విలేకరులతో పంచుకున్నారు. 'దర్శకుడు వీఐ ఆనంద్ గారు కథ చెప్పినపుడు అసలు ఇలాంటి కథ ఎలా ఆలోచించగలిగారో అనిపించింది. ఇందులో భూమి అనే పాత్రలో కనిపిస్తాను. ఆమె ఓ ట్రైబల్ గర్ల్. ఊళ్లో తానొకత్తే చదువుకున్న అమ్మాయి. తప్పును నిలదీసే ధైర్యవంతురాలు. ఇలాంటి పాత్ర గతంలో ఎప్పుడూ చేయలేదు. చేయగలనో? లేదో? అని ఆలోచించుకోవడానికి సమయం పట్టింది. నిడివి తక్కువగా ఉన్నా సినిమాలో ప్రాధాన్యమున్న పాత్రలను చేయడానికే ఆసక్తి చూపిస్తాను. ఇప్పటివరకు చేసినవన్నీ అలా వచ్చినవే. దర్శకుడు ఈ కథ రాసుకున్నప్పుడే భూమి పాత్రకు నన్ను అనుకున్నారని తెలిసి చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమా ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది' అని అన్నారు. ఇంకా తన అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ గురించి చెప్తూ.. 'ఒక మంచి ప్రాజెక్ట్ చేస్తున్నా. దాని గురించి నిర్మాతలు త్వరలో తెలియజేస్తారు. తెలుగు, తమిళం, మలయాళంలో సినిమాలు చేశాను. త్వరలో కన్నడలోనూ చేసే అవకాశం ఉంది' అని తెలిపింది.

# గామి నా కెరీర్‌కే ప్రత్యేకం 'దర్శకుడు విద్యాధర్

'దర్శకుడు విద్యాధర్ 'గామి' కోసం చాలా రీసెర్చ్ చేశాడు. ప్రతి ఎలిమెంట్‌నీ లోతుగా అధ్యయనం చేసి రాసుకున్నాడు. దాదాపు నాలుగున్నరేళ్లు కష్టపడి ఈ సినిమా చేశాం. ఇంత సమయం తీసుకున్నాం కాబట్టే మంచి సీజీని రాబట్టుకోగలిగాం.' అన్నారు హీరో విశ్వక్‌సేన్. ఆయన కథానాయకుడిగా విద్యాధర్ కాగిత దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'గామి'. కార్తీక్ శబరీశ్ నిర్మాత. మార్చి 8న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వసేన్ మాట్లాడారు. 'వారణాసిలో ఈ సినిమా షూటింగ్ చేస్తూనే 'ఫలక్‌నామా దాస్' టీజర్ ఎడిట్ చేస్తుండేవాడ్ని. ఈ నాలుగున్నరేళ్లలో చాలా సినిమాలు చేసేశాను. నా కెరీర్‌లో ఇది స్పెషల్ మూవీ. కుంభమేళాలో ఈ సినిమా షూటింగ్ చేశాం. కొందరు నేను అఘోర అనుకొని ధర్మం చేశారు. వారణాసిలో చలికి వణుకుతూ ఓ మూలన కూర్చున్నప్పుడు ఓ ముసలామె భోజనం పెట్టి టీ ఇచ్చింది. ఇలా ఎన్నో అనుభవాలు. ట్రైలర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. సినిమా కూడా నచ్చుతుందని అనుకుంటున్నా' అన్నారు విశ్వక్‌సేన్. మానవస్పర్శే సమస్యగా మారిన ఓ అఘోరా హిమాలయాల్లో చేసే సాహసోపేత ప్రయాణమే ఈ సినిమా అని, అఘోర శంకర్‌గా ఇందులో విశ్వక్‌సేన్ అద్భుతంగా నటించాడని దర్శకుడు విద్యాధర్ చెప్పారు. ఇంకా నిర్మాత కూడా మాట్లాడారు. చాందిని చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: నరేశ్ కుమారన్, కెమెరా: విశ్వనాథ్‌రెడ్డి.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038